# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 04 కృష్ణా/విజయవాడ ఏప్రిల్ - 2023 పేజీలు - 28 రూ.20.00




## 48వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

### 2023 ఏప్రియల్ 1,2 తేదీలు



విద్యాశాఖా మంత్రితో చర్చలలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు





ఏవిఎస్ వర్ధంతి యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో


## ప్రాతినిధ్యాలు




విద్యాశాఖా మంత్రికి



ఏపిజిఎల్ఐ డైరక్టర్‌కి



ఎల్ఎఫ్ఎల్ డైరక్టర్‌కి



జెడి సర్వీసెస్‌కి

## మహిళా దినోత్సవాలు




ఎన్.టి.ఆర్. విజయవాడ






కోనసీమ




సర్వీస్ రూల్స్‌పై రాష్ట్ర కార్యాలయంలో సమావేశం - యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్

ఐక్యఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం
ఎన్.కుమార్‌రాజా
ప్రధాన సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు

ఈ సంచికలో...

| | |
|---|---|
| ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శి | - 04 |
| దిశా నిర్దేశం చేసిన 48వ రాష్ట్ర కౌన్సిల్... | - 05 |
| సంఘం కేంద్రంగా... | - 07 |
| చాలా సులువైనది సంక్లిష్టంగా మారింది | - 08 |
| సామాజిక సమానత్వం ఇంకెప్పుడు? | - 09 |
| ప్రశ్నోత్తరాలు | - 11 |
| ఆధునిక భారతదేశ నిర్మాత | - 12 |
| యుటియఫ్ నూతన కమిటీ | - 13 |
| 48వ కౌన్సిల్ దృశ్యాలు | - 12 |
| జిల్లాల వారి రిపోర్టు దృశ్యాలు | - 13 |
| ఆదర్శప్రాయులు అప్పారి | - 17 |
| అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు | - 18 |
| జిల్లాల కౌన్సిల్ సమావేశాలు | - 19 |
| జిల్లాలలో జరిగిన నిరసనలు | - 23 |
| సదస్సులు - సమావేశాలు | - 24 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 25 |

| | |
|---|---|
| 5 సం॥ చందా : | ` 850-00 |
| 2 సం॥ చందా : | ` 375-00 |
| సం॥ చందా : | ` 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్యఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# ఉపాధ్యాయ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 48వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈ రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యమానికి దిశానిర్దేశం చేసే విధంగా జరిగాయి. సంఘం ఆవిర్భవించిన 48 సం॥ల కాలంలో జరిగిన విద్యారంగ పరిణామాలను, ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వాల వైఖరులను చర్చించడం జరిగింది.

విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందజేయకపోవడం, ప్రపంచబ్యాంకు ఒప్పందాలకు అనుగుణంగా విద్యారంగంలో ప్రైవేటీకరణ విధానాలను అమలు చేయటం చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలను ముక్కలు చేసి, ప్రాథమిక విద్యారంగాన్ని ఛిన్నాభిన్నం చేయడం ద్వారా బడుగు బలహీన వర్గాల బిడ్డలకు చదువులను దూరం చేస్తున్నారు.

తెలుగు, ఇంగ్లీషు మీడియం బోధించాల్సిన పరిస్థితులలో కేవలం ఇంగ్లీషు మీడియం మాత్రమే కొనసాగిస్తామని పాలకులు తీసుకున్న వైఖరివలన ప్రభుత్వ విద్యారంగం కునారిల్లే ప్రమాదం ఏర్పడింది. పాఠశాలలకు గ్రాంట్లు ఇవ్వకుండా వాటి నిర్వహణ ప్రశ్నార్థకం చేసారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలకు కొంతమేరకు హంగులు ఏర్పడినప్పటికీ, వాటిని పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయలేక ఆపసోపాలు పడుతోంది.

ఉపాధ్యాయులపై ఇటీవల ఒత్తిడులు తీవ్రం అయ్యాయి. పాలకుల వైఫల్యాలను ఉపాధ్యాయులపై నెట్టివేసే ప్రయత్నం జరుగుతోంది. ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక అంశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. డిఏ బకాయిలు, సరెండర్ లీవులు, లోన్లు తదితర అంశాల పట్ల ఉదాసీన వైఖరే కనిపిస్తోంది. పాదయాత్ర సందర్భంగా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ యిచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి పిల్లిమొగ్గలు వేస్తున్నారు. జిపిఎస్ పేరుతో మరొక రూపంలో సిపిఎస్ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మున్సిపల్, ఎయిడెడ్, గిరిజన సంక్షేమ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

పై అంశాలన్నింటిని రాష్ట్ర కౌన్సిల్ సమావేశం లోతుగా చర్చించింది. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరుబాట పట్టాలని తీర్మానించింది. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించేంతవరకు పోరాటం కొనసాగించాలని ఆ క్రమంలో జూన్‌లో విజయవాడలో పెద్ద సభ జరపాలని నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి బడి చుట్టూ సామాజిక ఉద్యమాన్ని నిర్మించడానికి కృషి చేయాలని తీర్మానించింది.

అత్యంత క్రమశిక్షణతో రెండు రోజులు జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈ రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యమానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు దిశానిర్దేశం చేయడంలో విజయవంతం అయ్యాయి.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMARA RAJA**




# ఉపాధ్యాయ ఉద్యమ మార్గదర్శి అప్పారి

నిర్బంధాల ద్వారా ఉద్యమాలు నిలవరించడం సాధ్యం కాదని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి అని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు అన్నారు. విజయవాడలో ఏప్రిల్ 1న బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 48వ యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో నిర్వహించిన యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి స్మారకోప న్యాసంలో ఉద్యమాలు – సవాళ్ళు అనే అంశంపై మాట్లాడారు. సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర రావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అనేక సవాళ్ళను– నిర్బంధాలను ఎదుర్కొని ఉపాధ్యాయ ఉద్యమాన్ని వెంకటస్వామి నడిపించారన్నారు. మన రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి నడిపించిన మహోన్నత వ్యక్తి అప్పారి వెంకట స్వామి అన్నారు. నేటి పాలకులు హక్కుల పట్ల ప్రశ్నించే వారి పట్ల నిర్బంధాలను విధిస్తూ, ఉద్య మాలను అణగద్రొక్కటానికి ప్రయత్ని స్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతుకులను నొక్కివేసే విధానాలను అవలింబిస్తున్నా రన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోగా పరిష్కరించాలని చేసే పోరాటాల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నా రన్నారు. ఉద్యమాలవైపు ఉపాధ్యాయులను చైతన్యం చేయడమే వెంకటస్వామికి ఇచ్చే నివాళి అన్నారు.

మరో పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. నిరంకుశంగా వ్యవహరించే పాలకులకు పతనం తప్పదన్నారు. ప్రజాభిప్రాయాల కనుగుణంగా వ్యవహరించలేని ప్రభుత్వాలు కూలిపోక తప్పదన్నారు. యుటియఫ్ కార్యకర్తలకు సామాజిక నిబద్ధత అవసరమన్నారు. ఉద్యమాలే ఆలంబనగా యుటియఫ్ ఎదిగిందని వెంకటస్వామి వారసులుగా ఆ విధానాలని కొనసాగించాల్సిన అవసరం వుందని అన్నారు. మరొక పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ వెంకటస్వామి ఆశయాలను ప్రస్తుత నాయకత్వం కొనసాగిం చాలని, ప్రభుత్వ విద్యారంగ వ్యతిరేక ధోరణులు పట్ల ఉద్యమించాలని కోరారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంకటస్వామి చూపిన బాటలోనే యుటియఫ్ నడుస్తుందన్నారు. తొలుత దివంగత నాయకులు అప్పారి వెంకటస్వామి, నాగటి నారాయణ చిత్రపటాలకు నివాళి అర్పించారు.

**పూర్వ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి** మాట్లాడుతూ ఉద్యమాన్ని నిర్మించడంలో ఏవిఎస్ కృషి మరువలేనిదన్నారు. నేటి పాలకుల విధానాల వలన ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యమయి పోతోందన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఏవిఎస్ చూపిన మార్గం అనుసరణీయమన్నారు. ప్రభుత్వాల వైఖరి పట్ల అప్పారి స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలన్నారు.

**పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వర రెడ్డి** మాట్లాడుతూ యుటియఫ్ ఎదుగుదలలో ఏవిఎస్ పాత్ర అద్వితీయమైనదన్నారు. సంఘం అగ్రగామిగా ఎదగటానికి వ్యవస్థాపక ప్రధానకార్యదర్శిగా ఆయన వేసిన పునాదులే కారణమన్నారు. ఆయన త్యాగ ఫలాలను భావితరాలకు అందించే కృషి కొనసాగించాలని పిలుపునిచ్చారు.

**అధ్యక్షత వహించిన యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు** మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి, రామిరెడ్డి లాంటి నేతల కృషి ఎందరో కార్యకర్తలకు స్ఫూర్తిదాయక మన్నారు. ఆ నేతల ఆశయాల సాధనలో యుటియఫ్ కృషి కొనసాగి స్తుందన్నారు. సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ స్వాగతం పలుకుతూ అప్పారి వెంకటస్వామి త్యాగం ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. యుటియఫ్ నేడు బలమైన సంఘంగా, పోరాట సంఘంగా నిలబడడానికి ఏవిఎస్ చూపిన మార్గమే కారణమన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎ.నాగకుసుమ కుమారి, కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఎ.కృష్ణసుందర రావు, ఎస్.ఎస్. నాగమణి, వి.మహేష్, ఎన్.నాగమణి, టి.రఘుపతి రెడ్డి, సిహెచ్.రవీంద్ర, ఎస్.పి. మనోహర్ కుమార్, డి.వి.రాఘవులు, ఎస్.మురళీమోహన్, ఎస్.ఎస్.నాయుడు, ఎన్.నవకోటేశ్వరరావు, వి.కోటేశ్వరప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.




ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 48వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఏప్రిల్ 1,2 తేదీలలో విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో విజయవంతంగా జరిగాయి.

పతాకావిష్కరణలతో సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర పూర్వ ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

అనంతరం రాష్ట్ర అధ్యక్షులు **ఎన్.వెంకటేశ్వర్లు** అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాలు ప్రారంభమయ్యాయి.

కౌన్సిల్ ప్రారంభిస్తూ రాష్ట్ర అధ్యక్షులు "ఉద్యమం కోసం త్యాగాలు చేసేవారిని, ఒకే సిద్ధాంతానికి కట్టుబడి ఉండేవారిని, సమాజాన్ని కుటుంబంగా భావించేవారిని, చనిపోయినా ప్రజల్లో జీవించి ఉండే వారిని ప్రేమించడం అంత తేలికకాదు. మాటమీద నిలబడడం, సునామీ, తుఫాను లాంటి ఆటుపోట్లనూ ఎదుర్కోవడం అంత తేలిక కాదు. ఒకరిని ప్రేమించాలన్నా, ఆటుపోట్లను ఎదుర్కోవాలన్నా శాస్త్రీయ దృక్పథంతో సమాజ అధ్యయనం చేయాలన్నారు. విద్యా రంగంలో ప్రభుత్వం పెనుమార్పులు వేగవంతంగా జరుగుతున్నాయని, ప్రాథమిక పాఠశాలలు కనుమరుగు చేసే వ్యూహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. బడి బ్రతకాలంటే ఉపాధ్యాయులొక్కరే కాదు, తల్లిదండ్రులనూ కలుపుకుపోవాలన్నారు. మనం చేసే పోరాటం దీర్ఘ కాలంలో సమస్య పరిష్కారానికే గాక, మన కార్యకర్తల తయారీకి కూడా ఉపకరిస్తుందని కాబట్టి ప్రతీ ఒక్కరూ పోరాటాలను ప్రేమించాలి" అని కోరారు.

ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ నియోజకవర్గం మాజీ శాసనమండలి సభ్యులు **ఎంవిఎస్ శర్మ** మాట్లాడుతూ "ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల మధ్య ఓట్లు చీలిన తరుణంలో కూడా మన బలాన్ని చెక్కు చెదరకుండా కాపాడుకున్నామని, కాబట్టి ఎన్నికల్లో మనం ఓటమి చెందామని నిరాశపడరాదని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలపై దుష్ప్రచారం చేయడం ద్వారా కొందరు లబ్ధిపొందాలని చూసారని, గెలిచినా, ఓడినా పిడిఎఫ్ తనపని తాను చేస్తుందన్నారు. ఇలాంటి ఎన్నికల్లో పాలక వర్గాలను ఓడించాలంటే మన భావజాలాన్ని అందరికీ చేరేలా వ్యాప్తి చేయాలని, దానికి బలమైన నిర్మాణమే ఆయుధమని దిశానిర్దేశం చేసారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి **కె.ఎస్.ఎస్.ప్రసాద్** మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం పెరుగుతున్న నేపథ్యంలో దాని ప్రభావం మన దేశం కూడా పడుతున్నదని, రాబోయే కాలంలో దాని పరిణామాలు మరింత తీవ్రంగా ఉండనున్నాయని అన్నారు. వీటి ప్రభావం ఉద్యోగులు, ఉపాధ్యాయులపై మరింతగా ఉంటాయని, రాబోయే కాలంలో రెగ్యులర్ ఉద్యోగాల కల్పన మరింత తగ్గి, తక్కువ వేతనాలతో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల కల్పనే ఉంటుందన్నారు. విద్యారంగంలో కూడా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల ద్వారా నియామకాలు పెరుగుతున్నాయని, వారి రెగ్యులరైజేషన్ కోసం పోరాటం చేయాలన్నారు. ప్రపంచబ్యాంక్ షరతులను అమలు చేసే క్రమంలో ఎన్ఇపి-2020ను అడ్డం పెట్టుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని ముక్కలు చేసి నిర్వీర్యం చేస్తున్నారన్నారు.

సంతాప తీర్మానాలను యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు **కె.సురేష్ కుమార్** ప్రవేశ పెట్టగా, ఆర్థిక నివేదికను కోశాధికారి బి.గోపీమూర్తి ఆడిట్ నివేదికను, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వర రావు, ప్రచురణల కమిటీ నివేదికను కమిటీ చైర్మన్ ఎం.హనుమంత రావు, మహిళా నివేదికను రాష్ట్ర సహాధ్యక్షులు ఎ.ఎన్.కుసుమకుమారి ప్రవేశపెట్టారు.

అనంతరం హాజరైన డెలిగేట్లు జిల్లాల వారీ గ్రూపు చర్చలు జరిపి నివేదికలతోబాటు ఆ,యా జిల్లాల ఉద్యమాలను సమీక్షించారు.

రెండవ రోజు కౌన్సిల్ ప్రారంభంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు **ఎ.వి.నాగేశ్వరరావు** మాట్లాడుతూ ప్రభుత్వ మాట్లాడుతూ నేటి ఆర్థిక

సంక్షోభాలకు పాలకవర్గాల విధానాలే కారణమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఏ.వి. నాగేశ్వరరావు విమర్శించారు. ప్రపంచ ఆర్థిక అభివృద్ధి 1.7%కి పడిపోయిందని తెలిపారు. దీని పర్యవసానంగా 5 కోట్ల 20 లక్షల మంది ఉద్యోగులు పనిచేసే పని గంటలు హరించుకుపోయాయని తెలిపారు. ఐటి సెక్టార్ 1 లక్ష 50 వేల ఉద్యోగాలను తొలగించిందని ఆవేదన వ్యక్తం చేసారు.

కరోనా కాలంలో కూడా ప్రజలకు తిండి దొరకకపోయినా అదానీ, అంబానీ ఆదాయం లక్షల కోట్లు ఆదాయం పెరిగిందని తెలిపారు. కార్పొరేట్‌ల ఆదాయం పెరిగినందుకు దావోస్‌లో పారిశ్రామిక వేత్తలు సంబరాలు చేసుకున్నారని తెలిపారు. ప్రజల ఓట్ల ద్వారా ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజల పక్షం కాకుండా కార్పొరేట్‌లకనుగుణంగా వ్యవహరించడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. పెన్షన్‌కి రావాల్సిన సొమ్ము, డిఏలకు చెల్లించాల్సిన డబ్బు, బకాయిలకు చెల్లించాల్సిన డబ్బు, నెల నెలా జీతాలు రావాల్సిన డబ్బు మొత్తం కార్పొరేట్‌ల ఖాతాలలోకి వెళ్ళిపోతుం దని వెల్లడించారు.

సిపిఎస్ రద్దు కోసం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పాలకులు కార్పొరేట్‌ల పక్షాన కాకుండా ప్రజల పక్షాన నిలబడేటట్లు ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం నివేదికలపైన, యుటియఫ్ ఉద్యమ బలోపేతంపైన జిల్లాల నాయకత్వం చర్చలలో పాల్గొని పలు సూచనలు చేసారు. నివేదికలపై చర్చను ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ సమాధానం ఇచ్చిన అనంతరం రాష్ట్ర కౌన్సిలర్లు నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎ.నాగకుసుమ కుమారి, కోశాధికారి బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజా, ఎ.కృష్ణసుందరరావు, ఎస్.ఎస్. నాగమణి, వి.మహేష్, ఎన్.నాగమణి, టి.రఘుపతి రెడ్డి, సిహెచ్. రవీంద్ర, ఎస్.పి. మనోహర్ కుమార్, డి.వి.రాఘవులు, ఎస్.మురళీ మోహన్, ఎస్.ఎస్.నాయుడు, ఎన్.నవకోటేశ్వర రావు, వి.కోటేశ్వ రప్పు, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ప్రచురణల కమిటీ చైర్మన్ యం.హనుమంతరావు, రాష్ట్ర కౌన్సిలర్లు, పరిశీలకులు 320మంది పాల్గొన్నారు.

అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ యుటియఫ్ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి నిర్మాణ కర్తవ్యాలతో బాటు, భవిష్యత్ పోరాట కార్యక్రమాలను ప్రతిపాదించారు.

అనంతరం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. **జి.ప్రభాకరవర్మ** ఎన్నికల అధికారిగా వ్యవహరిం చారు.

### నూతన కమిటీ

గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ఎ.ఎన్.కుసుమ కుమారి, ప్రధానకార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్, కోశాధికారి బి.గోపీ మూర్తి.

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, సభ్యులు బి.శ్రీదేవి, పి.రమణారెడ్డి, ఎం.వి.సుబ్బారెడ్డి, జె.ఆర్.సి.పట్నాయక్, ఎస్.జాబీర్, టి.విజయకృష్ణ.

**ఐక్యఉపాధ్యాయ :** ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా

**ప్రచురణల కమిటీ :** చైర్మన్ యం.హనుమంతరావు

**కార్యదర్శులు :** బి.లక్ష్మిరాజా, ఎన్.నాగమణి, టి.రఘుపతి రెడ్డి, సిహెచ్.రవీంద్ర, ఎస్.పి.మనోహర్‌కుమార్, డి.వి.రాఘవులు, ఎస్. మురళీమోహన్, ఎన్.అరుణకుమారి, ఎస్.ఎస్.నాయుడు, ఎన్.నవ కోటేశ్వరరావు, వి.కోటేశ్వరప్పు, కె.ఏ.ఉమామహేశ్వరరావు, రెడ్డి మోహనరావు, టి.అన్నారాము, బి.సుభాషిణి.

**కార్యవర్గ సభ్యులు :** ఆర్.దమయంతి, కె.విజయగౌరి, ఎస్.ఎస్. నాగమణి, ఐ.డి.కె.డి.రాజేశ్వరి, బి.చంద్రకళ, కె.శ్రీదేవి, కె.భగీరథీ, జి.విజయకమల, ఆర్.పద్మావతి, పి.రాజసులోచన, డి.నిర్మల, ఎన్. శాంతిప్రియ, ఎన్.దేవేంద్రమ్మ, కె.దీనావతి, డి.వీరాంజనేయులు, వై.ఉమాశంకర్, ఎం.వి.మారుతి, సిహెచ్.శ్రీనివాసరావు, పి.శ్రీనివాస్, పి.లీల.

### భవిష్యత్ కర్తవ్యాలు

1. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని జూన్ మొదటి వారంలో విజయవాడలో భారీ సభ నిర్వహించాలి
2. విద్యా శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని జూన్ రెండో వారంలో పోరాట కార్యక్రమం నిర్వహించాలి.

### తీర్మానాలు

1. పాఠశాల పర్యవేక్షణ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించే విధంగా ఉండాలి.
2. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయించాలి.
3. ప్రాథమిక పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయాలి.
4. జాతీయ విద్యా విధానం(ఎన్ఇపి)-2020 ని రద్దు చేయాలి.
5. ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించాలి.
6. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.
7. గిరిజన పాఠశాలలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి.
8. సిపిఎస్ ను రద్దు చేయాలి-ఓపిఎస్ ను పునరుద్ధరించాలి.
9. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలి.
10. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలి.
11. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి.
12. ఎయిడెడ్ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి.
13. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారులు, సీఆర్టీలు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి.

# సంఘం కేంద్రంగా...



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

జంతువులు గుంపులుగా నివసిస్తాయి. మనుష్యులు ఆహార సేకరణ దశలో గుంపులుగా జీవనం సాగించారు. గుంపు జీవనానికి కారణం రక్షణ, వేటాడేందుకు కలిసికట్టు తనం. మానవుడు ఆహార సేకరణ దశ నుండి ఉత్పత్తి దశకు మారినా.... గుంపు గణం,జాతి, రాజ్యం, దేశంగా మారినా .... సమిష్టి తత్వం మారలేదు. వస్తు ఉత్పత్తి ఒంటరిగా చేయటం సాధ్యం కాదు. ప్రతిదీ సమిష్టి గానే తయారయ్యాయి. కనుక మానవ జీవనం ప్రారంభమైన నాటినుండి, నేటి ప్రకృతి లో జీవిస్తున్న జీవుల వరకు అన్ని సమిష్టిగానే తమ జీవనాన్ని కొనసాగిస్తున్నాయి. అలా సమిష్టిగా జీవిస్తున్న జీవుల మనుగడే అభివృద్ధి చెందుతావుంది. ఎన్ని ఆటంకాల్ని, ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడుతుంది. ఆ మాటకొస్తే మనిషి నిటారుగా నిలబడటానికి, మనిషి ఈ స్థాయికి రావడానికి కూడా సమిష్టి జీవనం వల్లే. అందుకే సమైక్య జీవన సౌందర్యం కి మించిన సంపద లేదు.

**ప్రకృతిలో....**

పదార్థం అనే భావన పదార్ధ కేంద్రంలో ఉండే ప్రోటాన్లు, న్యూట్రాన్లు కేంద్రం చుట్టూ తిరిగే ఎలక్ట్రాన్లు మొత్తం కలయిక. ఈ కణాలు విడివిడిగా ఉంటే పదార్థం అనలేము. గెలాక్సీ అంటే కొన్ని లక్షల కోట్ల నక్షత్రాలతో కూడిన సముదాయం, తప్ప ఒక నక్షత్రాన్ని గెలాక్సీ అనలేము. సౌర కుటుంబం అంటే సూర్యుని చుట్టూ తిరుగుతున్న ఎనిమిది గ్రహాల సముదాయం అని మాత్రమే అర్థం తప్ప, ఒక్క సూర్యుడు మాత్రమే అనడం కాదు. రక్తం అంటే తెల్ల, ఎర్రరక్త కణాలు, ప్లాస్మాతో కూడిన ద్రవం తప్ప ఒక ఎరుపు మాత్రమే కాదు. మనిషి అంటే నకశిఖ పర్యంతం ఉన్న అన్ని అవయవాల సమూహం. అంతే తప్ప ఏ ఒక్క అవయవం కాదు. ఒక వాహనం అన్నామంటే ఆ వాహనంలో ఉన్న చక్రాలు, ఇంజను, బెల్టు, క్లచ్, గేరు, బ్రేక్ కిటికీలు, అద్దాలు అన్ని కలిపితేనే ఒక వాహనం. విడివిడిగా వస్తువు కి అర్థం లేదా అని అనుకోవచ్చు... అర్థం లేదు... అసలు ఒక వస్తువు అన్నామంటేనే ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ 3కణాల కలయిక. ప్రతిదీ వివిధ కణాల, పదార్థాల వస్తువుల సముదాయమే తప్ప వంటరిగా చూడలేము. ఒంటరిగా చూడటం అంటేనే సమిష్టి తత్వం ద్వారా తయారైన ఉత్పత్తిని చూడనిరాకరించడమే.

**ఆ కాలంలో**

బలవంతుడిదే రాజ్యం. 4 కంఠస్థ పద్యాలు చెప్పిన వాడే గొప్పవాడు... వీటికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం.. ఫలితంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు, ప్రజల కోసం పనిచేసే ప్రభువులు, వీటితోపాటు ప్రజలందరికీ సమాన అవకాశాలు ఇచ్చే ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ప్రజాస్వామ్యం అంటే ప్రజలందరి సంక్షేమాన్ని చూడటం. కానీ అక్కడ క్కడ నియంతృత్వమైన పోకడల నియం తలు లేకపోలేదు. కానీ నియంతలు కాల గర్భంలో కలిసిపోతారు. నేనే (పెద్దగా) ... అనుకున్న వారు ఎవ్వరు దీర్ఘకాలం ప్రజల మనసుల్లో స్థానాన్ని సంపాదించ లేరు. చరిత్రలో వారికంటూ ఒక కళంకిత పేజీ మాత్రమే మిగులుతుంది. సమిష్టితత్వం అనేది ప్రకృతి సూత్రం .దీనికి విరుద్ధంగా ప్రవర్తించిన మనుషులైనా, మనిషైనా కాలగర్భంలో కలుసుకోవాల్సిందే. చరిత్ర హీనులుగా మారాల్సిందే.

**సంఘాలు ....**

సమిష్టి నిర్ణయం... వ్యక్తిగత బాధ్యత....ప్రజల సంక్షేమంతో ఉపాధ్యాయుల సంక్షేమం ముడిపడి ఉంటుంది ఇది మన పాలసీ. ఇది ప్రకృతి సూత్రానికి అనుగుణంగా రూపొందించిన సూత్రం. దీనికి కట్టుబడే నేనైనా, మీరైనా, ఎవరైనా పని చేయాల్సిందే. దీనికి భిన్నంగా వ్యవహరించే వాళ్ళు తాత్కాలికంగా హీరోలుగా అనిపించినా దీర్ఘకాలంలో సంఘానికి నష్టాన్ని చేకూరుస్తారు. **మా రోజుల్లో అని అనటం అంటేనే మారిన కాలమాన పరిస్థితుల్ని అర్థం చేసుకోలేకపోవడం గా చూడాలి. నేనైతేనే ...నేను ఉంటేనే ...నాకు ఈ బాధ్యత ఇస్తేనే సంఘం లేకపోతే సంఘం లేదు** అనేది మన సంఘ పాలసీకి, సూత్రాలకి విరుద్ధమైన ఆలోచన. సంఘం కేంద్రంగా పని జరగాలి తప్ప వ్యక్తుల కేంద్రంగా పని, కార్యక్రమాలు జరిగితే ఆ సంఘం లేదా శాఖ తర్వాత కాలంలో మనుగడ సాధించలేదు. అప్పుడప్పుడు అక్కడక్కడ ఇది మన సంఘంలో కూడా వ్యక్తం అవుతుంది. ఇది పకృతి విరుద్ధమైన సూత్రం. చెన్నుపాటి, ఏవీఎస్, రామిరెడ్డి వారసులమని చెప్తున్నామంటే సంఘం చుట్టూ మనుషుల్ని కేంద్రీకరించటం అనేది ప్రధాన లక్షణంగా ఉండాలి. అలా కాకుండా వ్యక్తి చుట్టూ సంఘాన్ని మళ్లిస్తే దాన్ని సంఘం అనకూడదు. నియంతత్వం అనాలి. ఇది ఎవరిలో ఉన్న సరి చేసుకోవాల్సిందే... ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిందే...

**వ్యక్తి చుట్టూ చేరితే ఆ వ్యక్తితో పాటు మనము వెళ్ళిపోతాం... సంఘం చుట్టూ చేరితే ఆ సంఘంతో పాటు మనము అభివృద్ధి** చెందుతాం. దీనికనుగుణంగా పనిచేయటం, సంఘం కేంద్రంగా సమిష్టి విధానం సూత్రంగా ముందుకు వెళ్లడం ద్వారానే ,మన పనిలో నాణ్యత, మనం పనిచేసే రంగంలో ఉన్న ప్రజల మధ్య ఆదరణ పొందగలం. తద్వారా మన సంఘాన్ని పురోగమనలోకి తీసుకెళ్లగలం.

# చాలా సులువైనది సంక్లిష్టంగా మారింది



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

గతంలో 5వ తరగతి వరకు భాష గణితం ఇవి రెండు సబ్జక్టులు క్షుణ్ణంగా నేర్పి 6వ తరగతిలో హైస్కూల్లో చేర్చేవారు. 5వ తరగతిలోపు ఒక్కొక్క తరగతికి విడిగా సిలబస్ ఉండేదికాదు. ఒక్క టీచరే ఉండేవాడు. పెద్ద పిల్లల సహాయంతో చిన్న పిల్లలకు నేర్పేవాడు. ఎలిమెంటరీ స్కూల్లో నేర్చుకున్న ఈ బేసిక్స్ ఆరులో సైన్సు, చరిత్ర, భూగోళం, గణితం వంటి సబ్జెక్టులు ఉపాధ్యాయుల సహకారంతో అర్ధం చేసుకుని స్వయంగా నోట్స్ తయారు చేసుకునేవారు.

రాను రాను చరిత్ర, భూగోళం కూడా ప్రాథమిక తరగతుల్లో చేర్చారు. అంతటితో ఆగకుండా ఐదు తరగతులకు విడి విడిగా సిలబస్ తయారు చేసారు. చూడడానికి ఇదంతా గొప్ప అభివృద్ధిగానూ – పిల్లలకు మరింత బాగా చదువు చెప్పడానికి చేసిన ఏర్పాటుగాను కన్పిస్తున్నది. పరిస్థితి ఇంతటితో ఆగలేదు. ఆటోమేటిక్‌గా పై తరగతులకు ప్రమోషన్ అయ్యే పద్ధతి వచ్చింది. ఇది పిల్లల్ని ఫెయిల్ చేసి నిరుత్సాహపరచకుండా అవమానపరచకుండా తీసుకొన్న మంచి చర్యగా కనబడుతుంది.

నిజంగా ఇదంతా మంచిదే. దీన్ని ఎవ్వరూ తప్పుపట్ట నవసరం లేదు. కాని నవ్వు పుట్టించే అంశమూ, అత్యంత విషాదకర మైన విషయమూ ఏమిటంటే అసలు పిల్లల చదువుల సంగతి మరచిపోవడం – ఏటేటా పై తరగతులకు ఎక్కించి చేతులు దులుపుకోవడం వల్ల పిల్లలు చదువు నేర్చుకోనవసరం లేకుండా పోయింది. అలాగని ఫెయిల్ చెయ్యాలని గాదు. తగినంతమంది ఉపాధ్యాయులను నియమించి వచ్చిందాకా నేర్పాలి కదా! ప్రతి తరగతిలో పాస్ ఫెయిల్ ఉన్నప్పుడు కొంతమందే ఫెయిల్ అయ్యేవారు. ఇప్పుడు అందరూ ఫెయిలై పై తరగతులకు వెళ్తున్నారు. అందరి పరిస్థితి ఒకటేనా? కాదు. కొంతమంది ఎలాగైనా కిందామీదా పడి స్వయంగా నేర్చుకొంటారు. వీరు క్లాసుకు ఇద్దరో ముగ్గురో ఉంటారు. అంటే పది శాతం ఉండవచ్చు. మిగిలిన 90 శాతం తరకల్నిగా తయారు చేసాం. పిల్లల చదువుల్ని మార్చలేనంత సంక్లిష్టంగా మార్చాం. ఎందుకని?

ఈ భూ మండలం మీద వేలాది సంవత్సరాలుగా ఎందరో కవులు, కళాకారులు, శాస్త్రవేత్తలు, తత్వవేత్తలు జన్మించారు. ఈ ప్రపంచాన్ని గురించి తమ అనుభవాలను సూక్తుల రూపంలో వెల్లడించారు. అవి ఎంతో విలువైనవి. ఈ సూక్తుల నుండి ఈ చదువుల సమస్యలను పరిశీద్దాం. ముఖ్యంగా పిల్లల చదువులను ఎంత సంక్లిష్టంగా మార్చుకున్నామో పరిశీలిద్దాం.

మానవుడిలో ఒక వింత లక్షణం ఉంది. "అదేమిటంటే చాలా సులభమైన దానిని సంక్లిష్టంగా చేసుకోవడం" అంటాడు పరోపకారి గాను, గొప్పదాతగాను పేరు పొందిన అమెరికా దేశస్థుడు వారెన్ బఫెట్–

మరి ఈ సంక్లిష్టమైన చదువుల నుండి బయటపడే మార్గమే లేదా. ఉంది. ''అత్యంత క్లిష్టమైనది ఎప్పుడు నిరాడంబరంగాను అతి సులువైనదిగా ఉంటుంది. క్లిష్టమైన దానిని వెదుకుతూ సరళమైన దానిని పట్టించుకోం" అంటాడు ఇటాలియన్ శాస్త్రవేత్త గొప్ప కళాకారుడు లియోనార్డో డావిన్సీ.

"చాలా ముఖ్యమైనవి, సులువైనవిగా, చిరపరిచయమైనవిగా వుంటాయి. కాని దాగి ఉంటాయి" అంటాడు ఒక స్పెయిన్ తత్వవేత్త.

ఆ సులువైంది, నిరాడంబరంగా ఉండేది, దాగి వుండేది ఏమిటి? మనకళ్లముందు కనబడుతూ ఉన్నదే. ప్రాథమిక తరగతుల్లో బేసిక్స్ సంపూర్ణంగా నేర్చుకోకపోవడం వల్లనే ఇంత గందరగోళం ఏర్పడింది. బేసిక్స్ అనేవి యుద్ధం చేయడానికి కావలసిన ఆయుధాలు. ఆయుధాలు లేకుండా యుద్ధరంగానికి పంపి పిల్లల్ని ఓడిపొయ్యేటట్లు చేస్తున్నాం.

పిల్లల్ని ప్రేమించడం అంటే వారిని నిరాయుధుల్ని చేయడం గాదు. వారు చేయాల్సిన యుద్ధాన్ని మనం చేయడం కాదు. ఐదు తరగతులలోపు తరగతి వారి సిలబస్ తీసి బేసిక్స్‌ను కొన్ని విభాగాలు చేసి పేర్లు పెట్టాలి. నువ్వు ఏ తరగతి అని అడగడం మాని నీవు ఏ విషయం చదువుతున్నావు పుస్తకం గడగడ చదువుతున్నావా? కూడికలు వచ్చా. తీసివేతలు వచ్చా అని అడగాలి.

మనం ప్రపంచంలో ఉన్న శాస్త్ర విషయాలన్నీ సిలబస్‌లో చేర్చి పిల్లల బుర్రల్లోకి ఎక్కించడం మానాలి. నేర్చుకోడానికి సంబందించి గెలీలియో ఏమన్నాడో చూడండి "మనిషికి ఏమీ నేర్పలేం. తనలో నిక్షిప్తమైన శక్తియుక్తిలను తాను ఆవిష్కరించుకోవ డానికి సహాయ పడతాం అంతే. అంతకంటే మనం ఏమీ చేయాలేం" అంటాడు. ఈయన ఇటలీకి చెందిన ప్రముఖ భౌతిక గణిత, ఖగోళ శాస్త్రవేత్త, తత్వవేత్త.

"ఈ సంక్లిష్ట పరిస్థితులు మన ఆలోచనా ఫలితంగా సృష్టించ బడ్డవే. ఈ పరిస్థితులు మార్చాలంటే మన ఆలోచనలు మారాల్సిందే" అంటాడు మనందరికి తెలిసిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్.

పరీక్షలు, మార్కులు, తరగతులు, పాస్, ఫెయిల్ వంటి ముళ్ల పొదల్లో చిక్కుకుపోయిన ఆలోచనల నుండి మనం బయటపడాలి.

నేర్చుకోవడంలో పిల్లల్నే బాధ్యులను చేసి వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలి. తెలుసుకోవాలనే కుతూహలాన్ని రేకెత్తించి విజ్ఞాన ప్రపంచాన్ని వాళ్లముందు పరచాలి. వారు దేనిపై ఆకర్షితు లవుతారో వారికే వదిలేయాలి.

డిగ్రీలు సంపాదించడం కంటే జ్ఞానం సంపాదించడం ముఖ్యం.

# సామాజిక సమానత్వం ఇంకెప్పుడు?



దేశ స్వాతంత్ర్యం అనంతరం భారతజాతి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగసభ ఆమోదించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఛైర్మన్ గా ఏర్పాటు చేసిన డ్రాఫ్టింగ్ కమిటీ, అప్పటి వరకు ఉన్న వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, మనకు అనుగుణంగా సుమారు రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు పాటు రాసిన అతిపెద్ద లిఖిత రాజ్యాంగము ద్వారా సమసమాజ నిర్మాణం జరగాలని ఆశించిన లక్ష్యం నేటికీ నెరవేరలేదు అనే విషయం మరువరాదు. దీనికి ఈ డెబ్బై ఐదు సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు, పార్టీలు, పాలకులే బాధ్యత వహించాలి. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కల్లబొల్లి వాగ్దానాలు ఇస్తూ నేటికీ నూటికి యాభై శాతం నిరక్షరాస్యత ఉన్న ప్రజలను మోసం చూస్తూ, ఓట్లు దండుకుంటూ పాలన చేస్తూ మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ వంటి నేతలు ఆశించిన సామాజిక, ఆర్థిక, లింగ అంతరాలులేని సమసమాజం నేటికీ కలగా ఉండుట బాధాకరమైన విషయం.



ఐ.ప్రసాదరావు
UTF నాయకులు, తూర్పుగోదావరి జిల్లా

ప్రతీ సంవత్సరం ఏప్రియల్ మాసం అంటేనే జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ వంటి సామాజిక విప్లవ కారులు ఉద్భవించి, ఈ దేశంలో ఉన్న సామాజిక అంతరాలపై అలుపెరుగని పోరాటం ద్వారా అణగారిన వర్గాల పజల జీవితాల్లో వెలుగులు నింపిన మాసంగా మనం అందరం సగౌరవంగా నిర్వహించు కుంటూ, ఘననివాళులు అర్పించుట జరుగుతుంది. ఆ ఆశయ సాధనలోనే మనం కూడా "సామాజిక స్పృహ" అనే కర్తవ్యాన్ని బాధ్యతను భుజానెత్తుకుని ముందుకు సాగుతున్నాము.

సమాజంలో ఆనాడు (ఆ మాటకు వస్తే ఈనాడు కూడా) అగ్ర కులాల వారి దాడులకు, అణచివేత ధోరణులకు ఎదురు తిరిగి నిలబడాలంటే, అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య అందించుట ద్వారానే సాధ్యం అని నమ్మిన జ్యోతి రావు పూలే దంపతులు ఆ కర్తవ్య బాధ్యతను భుజానెత్తుకుని జీవితాంత కాలం అనేక మందిని ముఖ్యంగా వెనుకబడిన కులాల, మహిళల్లో విద్యావ్యాప్తికి దీపస్తంభాల వలే వెలుగులీనేరు. దేశంలో నూతన శకానికి నాంది పలికారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76వ సంవత్సరాలు గడుస్తున్నా, రాజ్యాంగంలో అనేక హక్కులు, నిర్దేశిక సూత్రాలు (డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఆఫ్ స్టేట్ పాలసీ) ఏర్పరిచినా "అందరికీ సమాన మైన నాణ్యమైన విద్య" నేటికీ అందిన ద్రాక్షగా ఉండుట గమనార్హం. అంతేకాకుండా నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, నూతన విద్యా విధానం -2020 ద్వారా విద్యను కమర్షియలైజేషన్/ కమ్యునలైజేషన్/ కార్పోరేటీకరణ చేయడం ద్వారా విద్యలో మరిన్ని అంతరాల దొంతరలు పెరిగే పరిస్థితి. దీన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించే సంఘాలు, పార్టీలపై నిర్భంధకాండ; ఉపాధ్యాయులు, కార్యకర్తలుపై అక్రమ అరెస్టులు... ప్రజాస్వామ్యమా నీవెక్కడ....? అనే ప్రశ్న దేశ వ్యాప్తంగా, మన తెలుగు ఉభయ రాష్ట్రాల్లో తరచూ వినపడుతుంది. అభ్యుదయ భావాలు కలిగిన వారు అందరూ సామాజిక విప్లవ కారుల ఆశయస్ఫూర్తితో ఈ అప్రజాస్వామిక విధానాలపై పోరుబాట పట్టాలి.

దేశ ప్రజలకు ఆరాధ్యదైవం, ప్రపంచ మేధావిగా, భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుపొందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ "ఒక దేశం యొక్క అభివృద్ధి ఆదేశ మహిళల అభివృద్ధి పై ఆధారపడి ఉంటుంది" అని చెప్పి, రాజ్యాంగం ద్వారా అనేక వరాలు ఇచ్చినా, గత దశాబ్దాలుగా అనేకమంది పాలకులు దేశాన్ని ఏలుతున్నా, అందరికీ విద్య ఆమడదూరంలో ఉండుట శోచనీయం. విద్యా విధానంలో ప్రైవేటీకరణ ద్వారా విద్యా బాధ్యతలు నుంచి ప్రభుత్వాలు వెదొలగుతూ ఉంటున్నాయి. సుమారు ఐదు దశాబ్దాల క్రితమే "కొఠారి కమిషన్" దేశ జిడిపిలో 6% శాతం నిధులు విద్యకు కేటాయించాలంటే, నేటికీ మూడు శాతంలోపే ఉండుట గమనార్హం. ఇక ఆంధ్రప్రదేశ్ లో "ప్రపంచ విద్యార్థిని" తయారు చేస్తాం అనే మబ్బులో సామాన్య ప్రజలను మభ్య పెడుతూ, పాఠశాల గోడలకు రంగులు వేస్తూ, ఉపా ధ్యాయులు లేకుండా నాణ్యమైన విద్య అందిస్తాం అని పాలకులు చెప్పటం ఎంత వరకూ సమంజసం...? ప్రాథమిక విద్యను కూకటి వేళ్ళతో పెకలిస్తూ, అమ్మఒడి పేరుతో, మెర్జింగ్ పేరుతో ప్రైవేటీకరణకు పరోక్షంగా ద్వారాలు తెరుచుట ద్వారా, విద్య ద్వారా సామాజిక అభివృద్ధి అనే రాజ్యాంగ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. అందరికీ ఒకే విలువైన "ఓటు" ఇచ్చుట ద్వారా సామాజిక అభివృద్ధి సాధ్యం అని భావించిన అంబేద్కర్ ఆశయాలకు నేటి పాలకులు రకరకాల అవాస్తవమైన వాగ్దానాలు ఇస్తూ, ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ, దొంగ ఓట్లు ద్వారా

తమకు అనుకూలంగా ప్రజాస్వామ్య వ్యవస్థను మలుచుకుని నీతి నిజాయితీలకు నిలువునా పాతరవేయుట అత్యంత బాధాకరమైన విషయం. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలే తాజా ఉదాహరణ. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలు ఎలక్షన్ కమిషన్, ఈ.డి. సిబిఐ, ఇన్-కం-టాక్స్ డిపార్ట్మెంట్ వంటి వాటిని ప్రతిపక్ష పార్టీల నేతలపై ఉసిగొల్పుతూ ప్రజాస్వామ్య లౌకిక దేశంలో అనేక విషపు విధానాలకు దారులు వేయటం దారుణంగా ఉంది. పౌర సమాజమా మేల్కో... సామాజిక విప్లవ కారుల ఆశయాలతో సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి.

అట్టడుగు వర్గాల పజల ఆశాదీపం, డిప్రెషన్ క్లాస్ వారి డెవలప్మెంట్ కోసం తన జీవితాంతం పరితపించిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలనా దక్షుడు, దేశ ఉప ప్రధానిగా, నాలుగు దశాబ్దాలుగా మంత్రిగా సేవలు అందించిన బాబూ జగజ్జీవన్ రామ్ ఆశయాలను మనం అందరం పుణికి పుచ్చుకుని దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేయాలి. ఆ మహనీయుని ఆశయం "సమతా దివస్" రూపంలో ఆచరణలోకి రావడానికి ప్రయత్నాలు చేయాలి. ఏ లక్ష్యాలు కోసం పూలే,అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ తమ జీవితాలను త్యాగం చేసారో....ఆ ఆశయాలను సుసాధ్యం చేయడానికి నేటి పాలకులు నడుం బిగించాలి. అంతే కానీ వారి పేరుతో పెద్ద పెద్ద విగ్రహాలు నిర్మించడం, నామమాత్రపు పథకాలు ప్రవేశపెట్టుట ద్వారా మాత్రం బడుగు బలహీన వర్గాల పజల జీవితాల్లో వెలుగులు రావు అనేది వాస్తవం. ఈ విషయాలు అందరూ గ్రహించాలి. కావున భవిష్యత్తులో భారత్ "విశ్వగురు"గా నిలబడాలంటే దేశంలో ప్రజలు అందరినీ సమానంగా చూడాలి.

ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య వ్యవస్థకు భంగం కలగకుండా చూడాలి. కుల మత ప్రాంతీయ భాష లింగ వివక్షత లేని సమాజం ఏర్పడాలి. విద్య, వైద్యం ప్రభుత్వం రంగంలో ఉంచాలి. అందరికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. సంపద కొంతమంది చేతుల్లో కాకుండా, వికేంద్రీకరణ జరగాలి. ప్రకృతి వనరులు దోపిడీ నుంచి దేశాన్ని, పర్యావరణాన్ని, ప్రజలను కాపాడాలి. అప్పుడు మాత్రమే పూలే అంబేద్కర్ జగజ్జీవన్ రామ్ వంటి నేతలు కలలు సాకారం అవుతూ, ప్రపంచ పటంలో భారత్ అన్ని ప్రపంచ సూచికల్లో మెరుగైన స్థాయిలో నిలబడి, తల పైకెత్తి ప్రపంచం మనలను చూసే స్థాయికి చేరుకుంటాం... ఆరోజు త్వరగా రావాలని ఆశిస్తూ, సామాజిక విప్లవ కారులు ఆశయస్ఫూర్తితో మనం అందరం పయనించడమే వారికి మనం అందరం ఇచ్చే ఘన నివాళి.


## ఫారం IV — ఐక్యఉపాధ్యాయ

### యాజమాన్యం, తదితర వివరాలు స్టేట్‌మెంట్

| | | |
|---|---|---|
| ప్రచురణ స్థలం | : | విజయవాడ |
| ప్రచురణ కాలం | : | మాస పత్రిక |
| ముద్రాపకుని పేరు | : | **కె.ఎస్.ఎస్.ప్రసాద్** |
| జాతీయత | : | భారతీయుడు |
| చిరునామా | : | 27-31-11, చెన్నుపాటి భవన్ పాలపర్తివారి వీధి రాఘవయ్యపార్క్ దగ్గర,గవర్నపేట విజయవాడ-520002 |
| ప్రచురణకర్త | : | **కె.ఎస్.ఎస్.ప్రసాద్** |
| జాతీయత | : | భారతీయుడు |
| చిరునామా | : | పైన తెలిపినదే |
| సంపాదకుడు | : | **ఎన్.కుమార్‌రాజా** |
| చిరునామా | : | పైన తెలిపినదే |
| యాజమాన్యం | : | పత్రిక ఆస్తులన్నీ ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీకి చెందినవి. |

**కె.ఎస్.ఎస్.ప్రసాద్** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్ధములని పేర్కొనుచున్నాను.

(సం॥) **కె.ఎస్.ఎస్.ప్రసాద్**
ప్రచురణకర్త


## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ :** ikyopadhyaya1975@gmail.com

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న** : నేను వేసవి సెలవులలో విదేశాలకు వెళ్ళవలసి వుంది. పాఠశాల పున:ప్రారంభం తరువాత పాఠశాలకు హాజరు కాలేకపోతే ఏ రకమైన సెలవులు పెట్టుకోవచ్చు?

**– సిహెచ్.శ్రీవాణి, నెల్లూరు**

**జవాబు** : **పాఠశాల చివరి పనిదినం మీరు పాఠశాలకు హాజరై, పున:ప్రారంభం రోజున హాజరు కాలేకపోతే సంపాదిత / అర్ధ జీతపు / జీత నష్టపు సెలవు పెట్టుకోవచ్చు.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 24 సం॥ల స్కేలు పొందిన తరువాత పదోన్నతిని నిరాకరించారు. 24 సం॥ల స్కేలు రికవరీ పెడతారా?

**– బి.శ్రీరామమూర్తి, చిత్తూరు**

**జవాబు** : **పెట్టరు. ఆర్థిక శాఖ సర్క్యులర్ మెమో నం.216-ఎ/2 /ఎ2/పిసి-11/2007-1; తేదీ. 23.03.2007 ప్రకారం ప్రమోషన్ నిరాకరించినప్పుడు ఆలోపు పొందిన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ స్కేలు రికవరీ పెట్టరు. భవిష్యత్తులో ఇవ్వబోయే స్కేళ్ళు ఇవ్వరు.**

**ప్రశ్న** : పదోన్నతులలో రిజర్వేషన్ కల్పించేటప్పుడు రిజర్వేషన్ ద్వారా రావలసిన సంఖ్యలో భిన్నం వస్తే ఏ విధంగా లెక్కించాలి.

**– రమేష్, విశాఖపట్నం**

**జవాబు** : **జిఓ ఎంఎస్ నం.76 ఎస్‌డబ్ల్యుడి; తేదీ.19.10.2004 ప్రకారం రిజర్వేషన్ పోస్టులలో భిన్నం వస్తే దగ్గరి సంఖ్యకు సరిచేయాలి. ఉదా : ఒక కేటగిరీలో ఎస్‌సి అభ్యర్థులకు 7.4 పోస్టులు వస్తే 7గాను, 7.5 పోస్టులు వస్తే 8గాను పరిగణించాలి.**

**ప్రశ్న** : ఒక సిపిఎస్ ఉద్యోగి ఒక డిపార్ట్‌మెంట్‌లో ఒకటిన్నర సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి ప్రభుత్వ అనుమతితో మరొక డిపార్ట్‌మెంట్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియామకం పొందారు. పాత సేవా పుస్తకం కొనసాగిస్తారా? సిపిఎస్ రికవరీ చేస్తారా? పే ప్రొటెక్షన్ వర్తిస్తుందా?

**– ఎస్.ఏసురత్నం, శ్రీకాకుళం**

**జవాబు** : **సదరు ఉద్యోగికి పే ప్రొటెక్షన్ వర్తిస్తుంది. పాత సేవా పుస్తకం కొనసాగించుకోవచ్చు. సిపిఎస్ రికవరీ చేయవలసి వుంటుంది.**

**ప్రశ్న** : ఒక ఉద్యోగి ప్రభుత్వ అనుమతితో విదేశాలకు వెళ్ళారు. విదేశాల నుండి వచ్చి విధులలో చేరే మధ్యలో ఆయనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆయన జూనియర్లకు పదోన్నతి ఇచ్చారు. ఆయనకు జూనియర్స్‌కి ఇచ్చిన తేదీ నుండి నోషనల్‌గా ప్రమోషన్ ఇవ్వవచ్చునా?

**– బి.ఆర్.కె.నాయుడు, అనంతపురం**

**జవాబు** : **ప్రభుత్వ అనుమతితో వెళ్ళినప్పుడు జూనియర్‌కి పదోన్నతి ఇచ్చే సందర్భంలో ఆయనకు తెలియపరచవలసి ఉంది. ఆయనకు ఆ పదోన్నతి పోస్టుకు అర్హత వుంటే నోషనల్ పదోన్నతి ఇవ్వవలసి వుంటుంది. ఆ మేరకు స్టేట్ & సబార్డినేట్ సర్వీసు రూల్స్ ప్రకారం సడలింపు ఉత్తర్వులు ఇవ్వవలసి వుంటుంది. పై అధికారులకు దరఖాస్తు చేయమని చెప్పండి.**

**ప్రశ్న** : సచివాలయంలో పనిచేస్తే మహిళా ఉద్యోగికి చైల్డ్‌కేర్ లీవు మంజూరు చేసారు. తిరిగి ఆమె విధులలో చేరిన తర్వాత మాత్రమే జీతపు బిల్లు చేస్తామని అంటున్నారు. సరియైనదేనా?

**– ఏసుదాసు, కందుకూరు**

**జవాబు** : **సెలవు మంజూరు చేసి జీతపు బిల్లు చేయవచ్చును.**

**ప్రశ్న** : మా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు వారానికి రెండు సార్లు డయాలసిస్ చేయించుకుంటున్నారు. అతనికి ఆ రోజుకు ప్రత్యేక సెలవు ఏదైనా ఉంటుందా?

**– పి.వెంకటేశ్వర్లు, రాజంపేట**

**జవాబు** : **అలాంటి ఉత్తర్వులు ఏవీ లేవు.**


## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |


## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

"ఐక్యఉపాధ్యాయ" కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపిస్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బంది గా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు. **– సంపాదకవర్గం**



# ఆధునిక భారత దేశ నిర్మాత

జి.వి. రమణ
జిల్లా కార్యదర్శి
అంబేద్కర్ కోనసీమ

ప్రపంచ దార్శికుల్లో, తత్వవేత్తల్లో అంబేద్కర్‌లాంటి నాయకత్వ లక్షణాలు కలిగినవారు మరొకరు లేరు. కాబట్టి ఆయన భారత సమాజంలో వేల ఏళ్ళ బానిసత్వాన్నినిర్మూలించేందుకు సామాజిక సాంస్కృతిక ఉద్యమాలు నిర్మించి శ్రమించి పోరాడి తన లక్ష్య సాధనలో విజయం సాధించాడు. భారత సమాజం ఎలావుందో? ఎలా ఉండకూడదో? తన జీవితానుభవాల ద్వారా గ్రహించి దాన్నిఅధ్యయనం చేసి అర్థంచేసుకున్న తరువాతే అంబేద్కర్ "నూతన భారత దేశ నిర్మాణానికి కృషిచేసారు. మత మూఢ నమ్మకాలతో, కులవివక్షతో, అసమానతలతో, అగ్రకుల వంచనతో నిండిపోయిన దేశాన్ని మార్చేందుకు న్యాయవ్యవస్థ పునాదిగా పరిపాలనను, అధికారాన్ని, రాజ్యాంగ బద్ధం చేసాడు. నేటి ఆధునిక భారత దేశంలో అమలులో ఉన్న రాజకీయ, ఉద్యోగ, వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య, వ్యాపార, ఆర్థిక, విద్యారంగాల వ్యవస్థలు వాటి చట్టాలు అంబేద్కర్ ఆలోచనలతోనే రూపొందించి అమలులో ఉన్నాయి. ప్రతీ మనిషికి స్వేచ్ఛ, సమానత్వం స్వాతంత్ర్యం సమానావకాశాలను, ఆత్మ గౌరవాన్ని అందించాడు. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి, ఒక జాతిని మరొక జాతి పీడించే నాటి కులవ్యవస్థపై నిరంతరం పోరాటం చేసే క్రమంలో ఒక నూతన భారత దేశ నిర్మాణాన్ని ఆవిష్కరించాడు.

కుల నిర్మూలన ద్వారా మాత్రమే వ్యక్తి, సమాజ, దేశ అభివృద్ధి సాధ్యమవుతాయని అందుకు ఆచరణాత్మకంగా కృషిచేసాడు. భారతపరిపాలనా వ్యవస్థను ఆధునీకరించడం ఆధునిక చట్టాలను ప్రవేశ పెట్టడం, దేశ సామాజిక వనరులను జాతీయంచేయడం, అధికార వ్యవస్థను వికేంద్రీకరించడం, వెనుకబడిన కులాలను ఉత్పత్తిలో భాగంచేయడం ద్వారా ఆధునిక భారతాన్ని శరవేగంగా ప్రపంచ పటంలో అభివృద్ధివైపు నడపొచ్చని సూచించాడు. అంబేద్కర్ మహాశయుని ఆర్థిక ప్రణాళికలు, రాజ్యాంగ రచన,చట్టాల రూపకల్పన కేవలం భారత దేశమేకాదు. మన తర్వాత స్వాతంత్ర్యం పొందిన ఎన్నో ప్రపంచ దేశాలు తమ అభివృద్ధికి నమూనాలుగా వినియోగించుకున్నాయి. భారతదేశాన్ని న్యాయ, పారిశ్రామిక, వ్యవసాయ, విద్యుత్ జలనరులు, ఫైనాన్స్ రంగంలో ఆధునికంగా తీర్చిదిద్దిన ఘనత అంబేద్కర్ ఆలోచన విధానానిదే. అందుకే ప్రతిష్టాత్మక లండన్ మ్యూజియం లైబ్రరీలో కారల్ మార్క్స్ తోపాటు ఒకే ఒక భారతీయుడైన అంబేద్కర్ చిత్రపటం మాత్రమే ఉంటుంది.

కార్మిక సంక్షేమం, విద్యార్థులకు సాంకేతిక శిక్షణ, చట్టాల రూపకల్పన వంటి చర్యలతో భారత దేశాన్ని పారిశ్రామికీ కరణ వైపు నడిపించిన ఆధునిక భారత నిర్మాత డా॥ అంబేద్కర్, భారత దేశ అభివృద్ధి నిర్ణయాలు, విధానాలు నేటికి అంబేద్కర్ ఆలోచనా విధానంగా కొనసాగుతుండడం విశేషం. పారిశ్రామికీకరణ, వ్యవసాయ అభివృద్ధి, నీటి పారుదల, వరదల నియంత్రణ, బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణం. నదీజల రవాణా, విద్యుచ్ఛక్తి రంగాలలో ఆయన దార్శనిక ఆలోచనలు, తీసుకున్న నిర్ణయాలు నేటి ఆధునిక భారత దేశానికి పునాదులు. 20వ శతబ్దాపు చిరస్మరణీయుల్లో అంబేద్కర్ ఒకరు. ఆయన విప్లవాత్మక శాస్త్రీయ ఆలోచనలు భారత దేశ బంగారు భవిష్యత్తుకు ఆనాడే బంగారు బాటలు వేసాయి.

కుల వ్యవస్థను అధిగమించి దాన్ని సమూలంగా నాశనం చేయడం కేవలం విద్య వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. స్త్రీలకు, నిమ్నజాతులకు, శూద్రులకు హిందు వ్యవస్థ విద్యను నిరాకరించిన విషయాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. విద్య ద్వారా మాత్రమే అణగారిన వర్గాలు చైతన్యాన్ని పొందుతాయి. కష్టాల నుండి, తరతరాల పీడన నుండి వారు విముక్తి కావడానికి విద్యతప్ప వేరే మార్గం లేదు. విద్య మనకు చైతన్యంఅనే ఆయుధాన్నిస్తుంది. విద్య సమైక్యంగా పోరాడే శక్తిని ఇస్తుంది. "విద్య, ఆర్థిక సమానత్వం ద్వారా మాత్రమే ప్రజలు శక్తివంతులవుతారు" అని అంబేద్కర్ ప్రగాఢ విశ్వాసం. మనదేశంలో ప్రాథమిక విద్యా వ్యవస్థను ఏర్పాటు చేసి అందులో శాస్త్రీయ బోధనా విధానాన్ని అమలు చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని అంబేద్కర్ ఆలోచన.

విద్య ద్వారా మాత్రమే ఈ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని విశ్వసించి ఆయన సమాజంలో అన్ని వర్గాలకు ఉచిత విద్య అందించాలని తన రాజ్యాంగ రచనలలో పొందుపరిచారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ఈ దేశం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని మరియు దాని వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యం అనంతరం ఏర్పాటైన ప్రభుత్వాలు ఆయా రంగాల అభివృద్ధికి కృషి చేసాయి. ప్రపంచీకరణ నేపధ్యంలో భాగంగా 1990 తరువాత వచ్చిన ప్రభుత్వాలు విద్య, ఉపాధి రంగాలను ప్రవేటీకరణ వైపు మళ్ళించాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా సంస్కరణల పేరుతో విద్యను పూర్తిగా ప్రవేటీకరణ చేస్తున్నాయి. విదేశీ యూనివర్శిటీలకు అనుమతిని ఇస్తూ విద్యావ్యవస్థను వాటికి అప్పగించి ప్రభుత్వాలు తన బాధ్యతలను నుండి తప్పుకుంటున్నాయి. వీటి వల్ల బడుగు, బలహీన వర్గాల మరియు వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ఫలాలను అందరికీ అందించి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషిచేసి ఆధునిక భారతదేశ నిర్మాణంచేయాలని ఆశించిన అంబేద్కర్ ఆశయం నెరవేరేటట్లు ప్రభుత్వం కృషిచేసిననాడే ఆయనకు నిజమైన నివాళు లు అర్పించినట్లు అవుతుంది.



కె.ఎస్.లక్ష్మణరావు ఎమ్మెల్సీ



48వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పతాకావిష్కరణలు



ఎన్.వెంకటేశ్వర్లు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు



ఐ.వెంకటేశ్వరరావు ఎమ్మెల్సీ



ఏవిఎస్ వర్ధంతి సభ, నాగటి నారాయణ ప్రాంగణం



కె.ఎస్.ఎస్.ప్రసాద్ యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



షేక్ సాబ్జీ ఎమ్మెల్సీ



పాల్గొన్న రాష్ట్ర మహిళా కౌన్సిలర్స్



కె.శ్రీనివాసరావు యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు



ఎం.వి.ఎస్.శర్మ మాజీ ఎమ్మెల్సీ



పాల్గొన్న రాష్ట్ర నాయకత్వం - కౌన్సిలర్స్



పి.బాబురెడ్డి యుటియఫ్ మాజీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



ఏ.వి.నాగేశ్వరరావు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు



నూతన కమిటీ



ఎం.వెంకటేశ్వరరెడ్డి యుటియఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి

# ఆదర్శ ప్రాయులు అప్పారి



అప్పారి వెంకటస్వామి

## శ్రీకాకుళం

**రణస్థలం** : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే యుటిఎఫ్ ప్రధాన కర్తవ్యంగా పనిచేస్తోందని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.కోదండరామయ్య, టి.శంకరరావు అన్నారు. స్థానిక ఎంఇఒ కార్యాలయంలో వెంకటస్వామి వర్ధంతి సభ మార్చి 21న నిర్వహించారు. ముందుగా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో ఎంఇఒ ఎ.త్రినాథరావు, యుటిఎఫ్ కౌన్సిల్ సభ్యులు బి.రమేష్, డి.రామారావు, కె.లింగరాజు పాల్గొన్నారు.

## విజయనగరం

**విజయనగరం టౌన్** : యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి స్ఫూర్తితో ఎన్ఇపిని రద్దు చేసేంతవరకు ఉద్యమిద్దామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జెఆర్సి పట్నాయక్, జెవిఅర్కె ఈశ్వరరావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మార్చి 21న అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలల్ సభ్యులు డి. రాము, కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు వి.రాధాభవాని, కె.ప్రసాదరావు, పి.వాసుదేవ రావు, ఎన్. సత్యనారాయణ, సిహెచ్ తిరుపతి నాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ శంకరరావు, పి. శ్రీనివాసరావు, జి. రమణ పాల్గొన్నారు.

**బొబ్బిలి** : ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యవస్థాపకులు అప్పారి వెంకటస్వామి వర్ధంతి బొబ్బిలి యుటిఎఫ్ కార్యాలయంలో మార్చి 21న నిర్వహించారు. జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి ఆయన విశేషమైన కృషి చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కేశవరావు, సత్యనారాయణ, మధుసూధనరావు, బొబ్బిలి, రామభద్రపురం, తెర్లాం, మక్కువ మండలాలు నాయకులు రమేష్, శ్రీనివాస్, మహేష్, బత్తుల శ్రీనివాస్, సుధాకర్, శంకరరావు, కృష్ణదాసు మాస్టారు, శారదా రాణి పాల్గొన్నారు.

## పార్వతీపురం

యుటిఎఫ్ నిర్మాత అప్పారి వెంకటస్వామి ఆశయాలను ఉపాధ్యాయులంతా సాధించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో యుటిఎఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యాన వెంకటస్వామి వర్ధంతి సభ జరిగింది. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ అప్పారావు ఆశయాలను యుటిఎఫ్ కొన సాగి స్తుందని, అందుకే ఈ రోజు రాష్ట్రం లో అతిపెద్ద సంఘంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.మురళి, జిల్లా కార్యదర్శులు భాస్కరరావు, శ్రీనివాసరావు, వెంకటి నాయుడు మండల నాయకులు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

యుటియఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీ మూర్తి పిలుపునిచ్చారు. యుటియఫ్ జిల్లా కార్యాలయంలో వెంకటస్వామి వర్ధంతిని యుటియఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలవమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోపీమూర్తి మాట్లాడుతూ అప్పారి వెంకట స్వామి 16 ఏళ్ల సర్వీస్‌ను వదిలిపెట్టి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసి యుటియఫ్‌ను ఉమ్మడి రాష్ట్రంలో బలమైనదిగా తీర్చిదిద్దా రన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయులకు అనేక సౌకర్యాలు కల్పించారని తెలిపారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఏ.కె.వి.రామభద్రం, రాష్ట్ర కౌన్సిలర్ జి.వి.రామానుజరావు మాట్లాడారు. వర్ధంతి సభకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.ఎన్.విజయరాజు అధ్యక్షత వహించారు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏలూరు

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యమించడమే అమరజీవి వెంకటస్వామికి మనం అర్పించే నివాళి అని ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అన్నారు. యుటియఫ్ ఆవిర్భావ నేత, అమరజీవి వెంకట స్వామి వర్ధంతి సభ మార్చి 21న ఏలూరు యుటియఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సాబ్జీ మాట్లాడుతూ నేడు ప్రభుత్వ విద్యారంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. ఉపాధ్యాయుల స్థితి గతులు దారుణంగా ఉన్నాయన్నారు.

రాష్ట్ర విద్యాశాఖాధికారులు వేధింపులు, సాధింపుల ధోరణితో పనిచేస్తూ ఉపాధ్యాయులని తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఇది చాలా అనారోగ్యకరమైన పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేసారు. ఉపాధ్యాయుల పిఆర్సి బకాయిలు, డిఏ బకాయిలు, సరెండర్ లీవ్ సొమ్ములు, మెడికల్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పి.వి.నరసింహారావు మాట్లాడుతూ వెంకటస్వామి ఉపాధ్యాయ ఉద్యమానికి ఊపిరి పోశారని, ఆయన ఆశయ సాధనలో నాయకులు, కార్యకర్తలు మరింత క్రమశిక్షణతో పనిచేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యామ్‌బాబు, సహాధ్యక్షులు బి.సుభాషిణి, కోశాధికారి షేక్ ముస్తాఫా ఆలీ, కార్యదర్శులు ఎ.విక్టర్, ఎన్.రాంబాబు, ఎస్.సుధారాణి, సిహెచ్. శ్రీధర్, కె.కమల్‌కుమార్, శివశంకర్, జి.రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ, ఆంజనేయులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వి.బేతాళరావు, తేరా ప్రసాద్, రంగమోహన్ పాల్గొన్నారు.

**పల్నాడు**

**మాచర్ల**: అప్పారి వెంకటస్వామి (ఏవిఎస్) గారి వర్ధంతి సందర్భం గా మాచర్ల ప్రాంతీయ కార్యాలయంలో నివాళులర్పించడం జరిగింది. సీనియర్ నాయకులు గాలిబ్ సాహెబ్ మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘ నిర్మాణానికి సుమారు 18 సంవత్సరాలు ముందుగా రిటైర్మెంట్ తీసుకొని ప్రతి జిల్లాలోని యుటిఎఫ్ ను నిర్మించడానికి, ప్రతి జిల్లా కేంద్రంలో స్వంత భవన నిర్మానానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. పట్టాభి రామా రావు, జిల్లా కార్యదర్శి ఎ.నాసర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకు లు మస్తాన్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీమతి శాంతి బాయ్ ఉద్యమ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమం లో మాచర్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు కేశవరెడ్డిలు గౌరవాధ్యక్షులు నల్లపు ఆదినారాయణ, ఆలి ముస్తఫా, స్వామి ప్రసాద్, ఎసోపు, జె వి కే స్ ప్రసాద్, పల్లా రామారావు మొదగు వారు పాల్గొన్నారు.

**కడప**

మార్చి 21న స్థానిక యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ఏవీఎస్ వర్ధంతి కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటుపరం చేయడానికి పూనుకున్నాయని విద్యారంగా వినాశకర నిర్ణయాలు అమలు పరచడంలో పోటీ పడుతున్నాయని ఇదే వైఖరి కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్య కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుందని వారు తెలిపారు.

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి జీవితం ఉపాధ్యాయ లోకానికి మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ట్రజరర్ దావుద్దీన్ జిల్లా కార్యదర్శి సివి రమణ నాయకులు జి వెంకటసుబ్బయ్య ప్రభాకర్ కరీముల్లా గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

కర్నూలు యుటియఫ్ జిల్లా కార్యాలయమునందు, యుటియఫ్ సంఘ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారి వెంకట స్వామి గారి వర్దంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు.రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ 16 సంవత్సరాల సర్వీసును త్యాగం చేసి సంఘ అభివృద్ధికి,సంఘ నిర్మాణానికి, ఎనలేని కృషి చేశారని, కార్యకర్తలతో స్నేహపూర్వకంగా వుంటూ, వారిలో సంఘం పట్ల విశ్వాసాన్ని పెంచాన్నారు. ఈ కార్యక్రమములో జయ రాజు, రవికుమార్, హేమంత్ కుమార్, నవీన్, యెహోశువ, ప్రసాదు, మద్దులేటి, శ్రీనివాసలు పాల్గొన్నారు.

**గోనెగండ్ల** : మార్చి 21న గోనెగండ్లలో మండల కమిటీ ఆధ్వర్యంలో అప్పారి వెంకటస్వామి వర్థంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు మాట్లాడారు. అప్పారి వెంకటస్వామి సేవలను ఆదర్శంగా తీసుకొని సంఘం బలోపేతానికి పాటుపడాలని తెలిపారు. మండల నాయకులు రామన్ చంద్రపాల్, దుబ్బన్న, జిక్రియా, గుమ్మల బాబు, విజరు కుమార్, లక్ష్మణ్, వరలక్ష్మి, స్వర్ణ మంజుల పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరియు ఐద్వా ఆధ్వర్యంలో మార్చి 4వ తేదీన సిఐటియు ఆఫీసులో “చట్టసభలలో మహిళల పాత్ర” అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అంశంపై ప్రొఫెసర్ శ్రీమతి రత్నకుమారి మరియు న్యాయాధికారి జరీనా గారు మాట్లాడడం జరిగింది. యుటిఎఫ్ విశాఖ జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఉమాదేవి రాష్ట్ర కౌన్సిలర్ వి రామలక్ష్మి మరియు విజయ కుమారి ఉపాధ్యాయులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.జిల్లా**

ఎన్.టి.ఆర్. జిల్లా యు టి ఎఫ్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు విజయవాడ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమ కుమారి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం మహిళలు ఐక్యమై ఉద్యమం చేయడం తప్ప వేరే మార్గం లేదని చెప్పారు.

**మహిళా ఉపాధ్యాయినులు** చట్టాల పట్ల అవగాహన కల్పించుకొని బాలికలకు చైతన్యం చేయాలని చెప్పి సూచించారు... జీ.వో 117 ద్వారా జరిగిన పాఠశాల విలీనం ప్రక్రియ వల్ల బాలికలు విద్యకి భవిష్యత్ లో దూరం అయ్యే పరిస్థితి ఉందని ,డ్రాప్ ఔట్ శాతం పెరిగే ప్రమాదం ఉందని అన్నారు.

ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు డి.అపర్ణ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల దాడులకు భయపడాల్సిన అవసరం లేదని, సంఘం అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి పి.భవాని మహిళా దినోత్సవ ప్రాధాన్యత ను వివరించారు. యు.టి.ఎఫ్. ఎన్.టి.ఆర్. జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో గల మహిళా టీచర్స్ కి సంఘం అండగా ఉంటుందని వారు చెప్పారు.. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయిని లు పాల్గొన్న ఉద్యమాలు మాత్రమే విజయవంతమైన అయ్యాయి అని కావున భవిష్యత్ సి పి.యస్ తదితర అంశాలు పై జరిగే ఉద్య మాలలో మహిళలు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శి బి రెడ్ స్టార్,మండల నాయకులు ఎం.లలితశ్రీ, బి.జానకి, ఈ.వి.భరత కుమారి, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మహిళా ఉపాధ్యాయులకి వివిధ క్రీడ అంశాల మీద పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.

---

**ఆదోని** : యుటిఎఫ్ కార్యాలయంలో పట్టణ గౌరవాధ్యక్షులు గిరిబాబు అధ్యక్షతన అప్పారి వెంకటస్వామి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.మల్లికార్జున మాట్లాడారు. యుటిఎఫ్ పట్టణ నాయకులు నగేష్, చక్రపాణి, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జిల్లా కౌన్సిల్ సమావేశాలు

**శ్రీకాకుళం**

## ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం

ప్రభుత్వరంగ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు విమర్శించారు. యుటిఎఫ్ జిల్లా 17వ కౌన్సిల్ సమావేశాన్ని కాశీబుగ్గ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో మార్చి 26న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అందరికంటే ముందుగా వైసిపి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. విద్యా వ్యవస్థకు నష్టదాయకంగా మారనున్న నూతన విద్యా విధానంపై పెద్దఎత్తున ఉద్యమిస్తున్నా పట్టనట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. పాఠశాలల విలీనం ద్వారా రాష్ట్రంలో 15 వేల పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల విలీనం పేరుతో సుమారు మూడు లక్షల మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలో చేరేలా ప్రభుత్వం చేసిందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చి నాలుగేళ్లు అవుతున్నా డిఎస్‌సి ప్రకటన జాడే లేదన్నారు. రాష్ట్రంలో సుమారు 52 వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉంటే, 715 ఖాళీలు మాత్రమే ఉన్నాయని విద్యాశాఖ మంత్రి చెప్పడం మభ్య పెట్టడమేనన్నారు. ఉపాధ్యాయులు ఉద్యమాల ద్వారా సాధించుకున్న ప్రయోజనాలకు ఒక్కొక్కటిగా ప్రభుత్వాలు కోత విధిస్తున్నాయన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు అనుభవిస్తున్న ప్రతి ప్రయోజనం ఉద్యమం ద్వారా సాధించుకున్నవేనని గుర్తుచేశారు.

### ఉద్యమాలతోనే విద్యారంగ సమస్యల పరిష్కారం

సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేశారని పూర్వ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్ శర్మ విమర్శించారు. రానున్న కాలంలో బైజూస్ యాప్ మాత్రమే విద్యార్థులకు పాఠాలు చెప్పబోతోందని, దీంతో బోధనకు ఉపాధ్యాయుల అవసరం అంతగా లేకుండా పోతుందన్నారు. తద్వారా మరిన్ని ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం కుదించనుందని చెప్పారు. బైజూస్ యాప్ ద్వారా బోధనతో విద్యార్థులు రోబోలుగా మారడం ఖాయమని, ఇప్పటికే నైతిక విలువలతో కూడిన విద్య అందించలేకపోతున్నామని తెలిపారు. యాప్‌లతో ఉపాధ్యాయుల్లో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. సిపిఎస్ పాపంలో చంద్రబాబు, జగన్‌కు సమాన భాగస్వామ్యం ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాల నుంచి కంట్రిబ్యూషన్ కట్టించుకుంటూ పెన్షన్ చెల్లించే విధానాన్ని ఇక అంగీకరించ బోరన్నారు. సిపిఎస్ రద్దు హామీ ఇవ్వని కొన్ని రాష్ట్రాల్లో ఆ విధానాన్ని రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేస్తూ విధి విధానాలను రూపొందిస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేసి, మాట నిలబెట్టుకోవాలన్నారు. ఐక్య ఉద్యమాలతోనే విద్యారంగ సమస్యల పరిష్కారం సాధ్యమని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు ప్రభావం పెరిగిందన్నారు. శాసనమండలిలో పిడిఎఫ్ బలం తగ్గినా సమస్యలపై తమ గళం బలంగానే వినిపిస్తామన్నారు.

### సిపిఎస్‌ను రద్దు చేయాలి

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నష్టం చేకూరుస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏమాత్రం లాభదాయకం కాదన్నారు. కార్పొరేట్లకు లాభాన్ని చేకూర్చే సిపిఎస్, జిపిఎస్ విధానాలను యుటిఎఫ్ అంగీకరించదని తేల్చిచెప్పారు. సమావేశంలో ఆర్థిక నివేదికను బమ్మిడి శ్రీరామ్మూర్తి, ఆడిట్ నివేకను డి.రవికుమార్, సిపిఎస్ నివేదికను నారాయణరావు, అకడమిక్ కార్యక్రమాలు నివేదికను ఎల్.వి చలం, మహిళా ఉద్యమ నివేదికను ధనలక్ష్మి ప్రవేశపెట్టారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, ఎస్.కిషోర్ కుమార్, నాయకులు జి.గిరిధర్, బి.చిట్టిబాబు, జి.కోదండరావు, ఎల్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు.

**విజయనగరం**

## జిల్లా 48వ కౌన్సిల్ సమావేశం

విజయనగరం సిఐటియు కార్యాలయంలో నాగటి నారాయణ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం మార్చి 19న జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీ మోహన్ రావు, ఎన్నికల అధికారిగా చౌదరి రవీంద్రలు హాజరయ్యారు. ఈ కౌన్సిల్ సమావేశానికి 120మంది జిల్లా కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి యుటియఫ్‌కు మరింత సహకారం అందించాలని, అన్ని మేనేజిమెంట్లలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు చేయాలని చెప్పారు.

పరిశీలకులుగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ రావు మాట్లాడుతూ 2023-24 సం॥కు పోరాటాల సంవత్సరంగా, స్వర్ణోత్సవాలు నిర్వహించుకోవలసిన కాలంలో సమరశీల పోరాటాలు నిర్వహించాలని, డిఇఒ కార్యాలయం వైఖరిపై పోరాటాలు నిర్వహించాలని, ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రెడ్డి మోహనరావు మాట్లాడుతూ భవిష్యత్ పోరాటాలు విజయవంతానికి ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో విరాళాలు అందించాలని, ప్రతి మండల శాఖ నెలకు ఒక సమావేశం నిర్వహించాలని కోరడమైనది.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి, రాష్ట్ర కౌన్సిలర్‌లు డి. రాము, కె.శ్రీనివాసరావు, మీసాల అప్పలనాయుడు వివిధ సమస్యలపై మాట్లాడారు. జిల్లా ప్రధానకార్యదర్శి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి భవిష్యత్ కర్తవ్యాలను బలోపేతం చేయాలని ప్రతిపాదించారు.

ఆడిట్ నివేదిక అల్లుశంకరరావు, ఐక్యఉపాధ్యాయ పత్రిక నివేదిక ఏ.సత్యప్రసాద్, మహిళా విభాగం నివేదిక వి.రాధాభవాని, సిపిఎస్ రిపోర్టు సిహెచ్.తిరుపతి నాయుడు ప్రవేశ పెట్టారు. ఆర్థిక నివేదిక కోశాధికారి సిహెచ్.భాస్కరరావు ప్రవేశ పెట్టారు. కౌన్సిల్‌నుద్దేశించి గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు వి.ప్రసన్నకుమార్, జి.పార్వతి మాట్లాడారు.

ఎన్నికల అధికారి చౌదరి రవీంద్ర మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని పోరాట కార్యక్రమాలు నిర్వహించి విజయనగరం జిల్లా యొక్క ప్రాధాన్యతను తెలియజేయాలని, ప్రభుత్వ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి.

గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్, సహాధ్యక్షులు వి.ప్రసన్నకుమార్, జి.పార్వతి, ప్రధానకార్యదర్శి జెవి ఆర్‌కె ఈశ్వరరావు, కోశాధికారి సిహెచ్.భాస్కరరావు, కార్యదర్శులు కె.ప్రసాదరావు, పి.త్రినాథ్, పి.వాసుదేవరావు, బి.రామినాయుడు, పి.వాసు, జి.వి.రమణ, ఎం.కేశవరావు, కె.శ్రీదేవి, వి.రాధాభవాని, సిహెచ్.తిరుపతి నాయుడు, ఆర్‌వివి సూర్యారావు, జి.రాజారావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ అల్లు శంకరరావు, సభ్యులు జి.వి. నారాయణ, ఎం. సింహాద్రినాయుడు, ఎం.రాజు, జి.వెంకట నాయుడు, ఏ.వి.నాయుడు, ఎం.కృష్ణమూర్తి, పి.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్లు జెఆర్‌సి పట్నాయక్, జెవివిఆర్‌కె ఈశ్వరరావు, కె. విజయగౌరి, డి.రాము, మీసాల అప్పల నాయుడు, కె.అప్పారావు, కె.శ్రీనివాసరావు, జి.పద్మావతి.

**విశాఖపట్నం**

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి మరో పోరాటం చేయాలి

విశాఖపట్నం జిల్లా యుటియఫ్ 48వ కౌన్సిల్ మార్చి 19న యుటియఫ్ ఆఫీస్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో విద్యారంగం పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నదని, దానిని పరిరక్షించుకోవడానికి మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 3,4,5 తరగతుల విలీనం ద్వారా ప్రాథమిక పాఠశాలలు బలహీన పడ్డాయని, 1,2 తరగతుల విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండనే నెపంతో ఆ పాఠశాలలను ఎత్తివేస్తారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై మరింత రెట్టించిన ఉత్సాహంతో యుటియఫ్ కార్యకర్తలు పనిచేయాలన్నారు.

జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధానకార్యదర్శి తాడాన అప్పారావు కార్యదర్శి నివేదికను సమర్పించారు. ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి టి.ఆర్.అంబేద్కర్ సమర్పించారు. గత సంవత్సర కాలం జిల్లాలో చేసిన పోరాటాలు, పాల్గొన్న కార్యకర్తలు రాష్ట్ర కర్తవ్యాలను జిల్లాలో ఎన్ని అమలు చేసారు, జిల్లాలో సంఘ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. మండలా వారీ రిపోర్టు ఇచ్చారు.

అనంతరం జిల్లా కమిటీలను ఎన్నికల అధికారి జి.ప్రభాకర వర్మ, ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాగమణి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**నూతన కమిటీ:** గౌరవాధ్యక్షులు ఎ.పైడిరాజు, అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, సహాధ్యక్షులు ఎం.రామకృష్ణ, ఆర్.ఉమాదేవి, ప్రధాన కార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్, కోశాధికారి రాంబాబు, జిల్లా కార్యదర్శులు ఎ.సత్యకళ, సిహెచ్.సత్యం, రియాజ్ అహ్మద్, యు. రాము, సామారాజులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రవిబాబు, సభ్యులు గుర్ల గోవింద్, టి.జగన్, రాష్ట్ర కౌన్సిలర్స్ టి.అప్పారావు, వి.రామలక్ష్మి.

**అనకాపల్లి**

## ప్రభుత్వాల నిర్ణయాలతో ప్రాథమిక విద్యావ్యవస్థ పతనం

నూతన విద్య విధానం పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రాథమిక విద్యావ్యవస్థ పతనమవుతోందని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి డివి రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక గవరపాలెం మల్ల జగన్నాథం కల్యాణ మండపంలో మార్చి 26న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ ప్రథమ సమావేశం జరిగింది. ముందుగా యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన సమావేశంలో డి.వి.రాఘవులు మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వాలు తీసుకుంటున్న తిరోగమన చర్యలను రాష్ట్రంలో ఉపాధ్యాయులు నిత్య చైతన్యవంతులై ఉండి ఖండించాలన్నారు. సిపిఎస్ రద్దుపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాల్సిందేనని,ప్రత్యామ్నాయం కాకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించడం విద్యా హక్కు చట్టానికి విరుద్ధమన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గ ఎన్నిక :**

ఈ సందర్భంగా యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ డిమాండ్ల సాధనకు యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఉపాధ్యాయులంతా ఐక్యంగా కలిసి రావాలన్నారు. నూతన కమిటీని అభినందించారు.

నూతన కమిటీ : గౌరవాధ్యక్షులు నెల్లి సుబ్బారావు, అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, సహాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, జివిపిఎస్ లక్ష్మీ, ప్రధానకార్యదర్శి గొంది చిన్నబ్బాయ్, కోశాధికారి జెవిఎన్‌పి రాజు, కార్యదర్శులు గుత్తుల సూర్య ప్రకాష్, కాళింగ సతీష్, పొలిమేర చంద్రరావు, దొగ్గ శ్రీనివాస్, వి.రమేష్‌బాబు, వి.చైతన్యషీలా, ఎన్. శేషుకుమార్. ఆడిట్ కమిటీ కన్వీనర్ అడిగర్ల శ్రీనివాస్, సభ్యులు కె.రామచంద్రరావు, జి.శాంతి దేవి, కసిరెడ్డి శ్రీను, ఆర్.రవికుమార్, రాష్ట్ర కౌన్సిలర్స్ కె.సుభాషిణీ దేవి, గంజి నాగేశ్వరరావు, ఇ.ఎల్లయ్య బాబు.

## అల్లూరి సీతారామరాజు

### జిఓ 3కి చట్టబద్ధ కల్పించాలి

గిరిజన ప్రాంతాల్లో స్థానికులకే శతశాతం విద్య, ఉద్యోగావకాశాలు, ప్రమోషన్లు కల్పించే జిఓ 3కు చట్టబద్ధత కల్పించాలని యుటియఫ్ అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కౌన్సిల్ డిమాండ్ చేసింది. మార్చి 19న చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో జిల్లా అధ్యక్షులు వై.విల్సన్‌బాబు అధ్యక్షతన అమరజీవి నాగటి నారాయణ నగర్‌లో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. ఎర్రం పేట నుండి చింతూరు వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యను నిర్లక్ష్యం చేసిందని, ప్రాథమిక పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాలలకు వచ్చే విద్యార్థులు చదువుకు దూరం అవుతోందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో 100% పదోన్నతులు ఇవ్వాలంటే జిఓ 3కు చట్టబద్ధత కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు తక్షణమే చెల్లించాలని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని కోరారు. వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు జరపాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, పండిట్స్ పోస్టులను అప్‌డేట్ చేయాలని డిప్యూటీ వార్డెన్ పోస్టులను మంజూరు చేయాలని కోరారు.

సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి పల్లపు వెంకట్, యుటియఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.వెంకట్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఐ. వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర దుమ్ముగూడెం మండల అధ్యక్షురాలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కౌన్సిల్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఎన్నికల అధికారిగా యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి వ్యవహరించి ఎన్నిక నిర్వహించారు.

నూతన కమిటీ : గౌరవాధ్యక్షులు టి.చిట్టిబాబు, అధ్యక్షులు వై. విల్సన్‌బాబు, సహాధ్యక్షులు సిహెచ్.నాగేశ్వరరావు, ఎం.కవిత, ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు, కోశాధికారి కె.కృష్ణ. కార్యదర్శులు పి. కృష్ణయ్య, కె.ఆదిరెడ్డి, కె.రఘునాథ్, ఎం.ధర్మారావు, ఎం.వెంకట నారాయణ, పి.దేముడు, ఎస్.రాజబాబు, ఎస్.నాగేశ్వరరావు.

## ప్రకాశం

### ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు

ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తూ, కించపరిచేలా మాట్లాడుతూ పర్యవేక్షణ చేస్తున్న విద్యాశాఖ అధికారుల వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యన్.వెంకటేశ్వర్లు తెలిపారు. యుటియఫ్ ప్రకాశం జిల్లా 48వ కౌన్సిల్ సమావేశాలు స్థానిక వేమూరి కళ్యాణ మండపంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు ఓ.వీ.వీరారెడ్డి అధ్యక్షతన మార్చి 19న నిర్వహించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సకాలంలో పుస్తకాలు, బూట్లు, జెవికె కిట్స్, వర్క్ పుస్తకాలు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోకుండా, అవి సరిగా లేవనే పేరుతో ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకుని వస్తే విద్యార్థులకు ఎలా నాణ్యమైన విద్య వస్తుందో అధికారులు చెప్పాలని డిమాండ్ చేసారు. స్వేచ్ఛ వాతావరణంలో విద్య చెప్పాల్సిన ఉపాధ్యాయులపై ఒత్తిడి తేవటం తగదన్నారు. బోధన సమయంలో యాప్‌ల పేర్లతో, ట్రైనింగ్ పేరుతో హరిస్తున్న అధికారులపై చర్య తీసుకోకుండా, బోధనేతర కార్యక్రమాలు సరిగా చేయటం లేదని ఉపాధ్యాయులపై సస్పెన్షన్లు, షోకాజ్‌లు ఇవ్వటం సరి కాదన్నారు. ఇప్పటికైనా బోధనేతర కార్యక్రమాల్ని మొత్తం రద్దు చేయాలని, ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. లేకుంటే భవిష్యత్‌లో యాప్స్ బహిష్కరణకు పిలుపునివ్వడానికి కూడా వెనకాడమని తెలిపారు. రకరకాల డిపార్‌మెంట్లు పాఠశాలకు వస్తూ వారు చేయాల్సిన పనులు కూడా ఉపాధ్యాయులతో చేయిస్తూ, వాటిని చేయకపోతే డిఫాల్ట్‌గా చూపడం సరికాదని, ఉపాధ్యాయుడు బోధన కోసమా లేదా బోధనేతర కార్యక్రమాల కోసమా ప్రభుత్వం, అధికారులు చెప్పాలని ప్రశ్నించారు.

విద్యారంగంలో జరుగుతున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు ఓట్లు వేయటాన్ని యుటియఫ్ స్వాగతిస్తుందని, ప్రభుత్వం ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉద్యమంలో భాగమని, గెలుపు ఓటములు ఉద్యమాన్ని ఎలాంటి ప్రభావితం చేయవని తెలిపారు. భవిష్యత్‌లో మరింత ఉద్యమాలు చేయడానికి ఉపాధ్యాయులు సంసిద్ధత కావాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను పరిరక్షించుకోవడం కోసం ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి ఒక ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు.

మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. సిపిఎస్ రద్దు కోసం యుటియఫ్ పోరాటానికి పిలుపునిస్తుందని దీనిలో అందరూ కలిసి రావాలని కోరారు. సమావేశంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.రవి, ఆ,యా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, యుటియఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నెల్లూరు

### కౌన్సిల్ సమావేశాలు

జెఎస్ ట్రస్టు భవన్ నందు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు చలపతి శర్మ అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశాలు మార్చి 26న నిర్వహించబడినయి. ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉద్యోగుల, ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించక పోగా, నెలవారీ జీతాలు చెల్లించడం కూడ కష్టం అయిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికలలో అప్రజాస్వామ్యంగా వ్యవహరించి, భోగస ఓటర్లను చేర్పించడం, డబ్బుతో ఓటర్లను కొనడం వంటి దుర్మార్గ

చర్యల వల్ల మనం ఓడిపోయామని, భవిష్యత్తులో ఉద్యమ స్ఫూర్తితో పనిచేసి మన స్థానాన్ని మనం సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ బోధనేతర పనులతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడం, విలీనం పేరుతో జిఓ 117 కోర్టు పరిధిలో వున్నా ప్రభుత్వం తన పని తాను చేసిందని, ప్రాథమిక పాఠశాలలను నాశనం చేయడం జరిగిందన్నారు.

ఈ కౌన్సిల్ సమావేశం యుటియఫ్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ వ్యవహరించారు.

నూతన కమిటీ : గౌరవాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, అధ్యక్షులు వి.వి.శేషులు, సహాధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, ఎ.విజయకుమారి, ప్రధానకార్యదర్శి జి.వి.చలపతి శర్మ, కోశాధికారి ఎ.మురళీధర రావు. కార్యదర్శులు కె.నాగిరెడ్డి, ఇ.తిరుపతయ్య, బి.శివప్రసాదరావు, ఎస్.కె. ఖాజావలి, పి.మాధవ, ఎన్.సురేంద్ర, ఎన్.మధుసూధన రావు, జి.దయాకర్, ఇ.బాలరాఘవయ్య, ఎం.రవిబాబు, కె.వి. శ్రావణ్ కుమార్, పి.మురళీకృష్ణ, ఎస్.కె.షాజీదా, హెచ్.మోహన్‌ప్రసాదు, కె.భారతి.

ఆడిట్ కమిటీ : కన్వీనర్ ఇ.వి.నారాయణ, ఎస్.వి.దుర్గా ప్రసాదు, ఎస్.బాబు, కె.అనిల్‌కుమార్, పి.హరిప్రసాద్ రెడ్డి, ఏ.గోపాల్‌రెడ్డి, వి.మల్లికార్జున. రాష్ట్ర కౌన్సిలర్స్ బి.శ్రీదేవి, వి.రమాదేవి, కె.చంద్ర శేఖర్‌రెడ్డి, జి.చెంచలబాబు, వి.మాధవ, బి.వెంకటేశ్వర్లు, కె.తులసీ రాంబాబు.

కుటుంబ సంక్షేమ పథకం : బి.రాజేష్‌బాబు, ఎస్.కె.నాయబ్ రసూలు, కె.సుధాకర్, ఎస్.కె.జమీర్ అహమ్మద్, ఐ.హెచ్.ఎల్. ప్రసాదు, ఎస్.కె.కరిముల్లా, టి.గోపాలకృష్ణమూర్తి, సిఆర్ఎం లక్ష్మి.

## చిత్తూరు

### కౌన్సిల్ సమావేశాలు

ఎన్నికల అధికారి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్. నాయుడు, ఎన్నికల పరిశీలకులు యు టి ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యదర్శి టి రఘుపతి రెడ్డి గార్లు నిర్వహించారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గౌరవ అధ్యక్షులు పి.సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు ఎం. సోమశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జీవి రమణ, సహాధ్యక్షులు పి.ఆర్. మునిరత్నం, రెహానా బేగం, కోశాధికారి కె.ప్రసన్న కుమార్. కార్యదర్శులు ఎ. కృష్ణమూర్తి, సి.జగన్మోహన్ రెడ్డి, కె.రెడ్డెప్ప నాయుడు, గాలి సురేష్, టి. దక్షిణామూర్తి, కె.రూప, డి.ఏకాంబరం, ఎన్.మణిగండన్, బి.ఈశ్వర్ మహేంద్ర. రాష్ట్ర కౌన్సిలర్స్ పి.సి. ప్రకాష్, కె.దీనావతి, ఎస్.పి.బాషా, జి.సి.కె. ప్రసాద్. ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.సి.బాబు, సభ్యులు కె.కుప్పరాజు, గణేష్, ధనుంజయ రాజు, ఎం.సురేష్ కుమార్, వంశీకృష్ణ. అకడమిక్ సెల్ కమిటీ జి.వెంకటేశ్వర రెడ్డి యాదవ్. ప్రచురణల కమిటీ సాధనకుమార్, సి.పి.ఎస్.కమిటీ కన్వీనర్ ఎన్. శశి కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఎం.మోహన, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ పార్థ సారథి, బి.వి.రమణ, రవీంద్రబాబు. ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఎం.వి. రమణ. స్టడీ సర్కిల్ పి.బిర్లా నాయుడు, మహిళా కమిటీ కె.సరిత

## నంద్యాల

### కౌన్సిల్ సమావేశాలు

మార్చి 19న నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం పతాక ఆవిష్కరణలతో ప్రారంభమైంది. ఎస్ టి ఎఫ్ ఐ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు యుటియఫ్ పతాకాన్ని మరో రాష్ట్ర కార్యదర్శి ఎం నాగమణి ఆవిష్కరించారు.

అనంతరం జిల్లా అధ్యక్షులు పీవీ ప్రసాద్ అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది.

సంతాప తీర్మానం తర్వాత జిల్లా అధ్యక్షుడి తొలిపలుకులు అనంతరం పూర్వ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నరసింహులు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జె.వి.వి. నాయకులు డాక్టర్ నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు సందేశం ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ కార్యదర్శి నివేదిక, కోశాధికారి ఆర్థిక నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం మండలాల వారు కార్యదర్శి నివేదికలపై చర్చలో పాల్గొన్నారు.

అనంతరం జరిగిన ఎన్నికలలో జిల్లా గౌరవ అధ్యక్షులుగా జాకీర్ హుస్సేన్, అధ్యక్షులుగా పి.వి. ప్రసాద్, సహాధ్యక్షులు వై. సత్యకుమార్, సహాధ్యక్షులు ఎన్. శాంతి ప్రియ, ప్రధాన కార్యదర్శిగా జె. సుధాకర్, కోశాధికారిగా బాబా ఫక్రుద్దీన్ ఎన్నికయ్యారు.

మరో 9 మంది జిల్లా కార్యదర్శులతో 15మంది జిల్లా కార్యదర్శి వర్గం, 5 మంది రాష్ట్ర కౌన్సిలర్లు, 5 మంది ఆడిట్ కమిటీ ఎన్నికతో ఎన్నికల కార్యక్రమం ముగిసింది. అనంతరం ఎన్నికైన సభ్యుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## కర్నూలు

### కౌన్సిల్ సమావేశాలు

మార్చి 19న కర్నూలు నగరంలోని కార్మిక కర్షక భవన్ నందు జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షతన యుటియఫ్ జిల్లా 48వ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. పతాకావిష్కరణల అనంతరం రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్ సమావేశాలు ప్రారంభిస్తూ పరిమాణాత్మకంగా ఎదుగుతున్న మన సంఘం స్వర్ణోత్సవాలవైపు పరుగులు తీస్తుందని, అయితే నిర్మాణం విషయంలో మరింత గుణాత్మకంగా సంఘాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. నివేదికల సమర్పణ మరియు చర్చల అనంతరం నివేదికలు, తీర్మానాలు, భవిష్యత్ కర్తవ్యాలు సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

అనంతరం రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా ఎన్నికల అధికారిగా వ్యవహరించి నూతన కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎస్.మారెప్ప, అధ్యక్షులుగా జె.యల్లప్ప, సహాధ్యక్షులుగా యు.ఆర్.ఏ.రవికుమార్, బి.జీవిత, ప్రధానకార్యదర్శి గా ఎస్.ఎం.జయరాజు, కోశాధికారిగా జి.హేమంత్‌కుమార్, కార్యదర్శులుగా జి.నవీన్‌పాటి, ఎం.లక్ష్మిదేవి, ఎస్.దావీదు, బి.గాదిలింగప్ప, కె.వెంకటేశ, జి.భాస్కర్, ఏ.దేవపాల్, నాగలక్ష్మి,

ఎస్.నరసింహుడు ఎన్నికయ్యారు. ఆడిట్ కమిటీ కన్వీనర్గా ఎన్.సి హెచ్.మద్దిలేటి, సభ్యులుగా ఎం.కౌలన్న, సుధాకర్, మల్లికార్జున, జి.శ్రీనివాసులు ఎన్నికయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్స్‌గా ఎం.నాగరాజు, కె.యహోషువ, శ్రీదేవి, పి.ఖాశిం ఎన్నికయ్యారు.0

**శ్రీసత్యసాయి**

### కౌన్సిల్ సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెనుకొండ లో రవీంద్ర భారతి స్కూల్ ఆవరణం నందు జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు జయచంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డా॥ గేయానంద్, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప గారు హాజరై ప్రసంగించారు. గేయానంద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ శాస్త్రీయ దృక్పథంతో పాటు ప్రజాజీవనం, లౌకిక దృష్టి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఉద్యమాల ద్వారా ప్రజా చైతన్యం తీసుకొని వచ్చి ప్రజా సంక్షేమం లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ 3,4,5 తరగతుల విలీనం వలన విద్యారంగం సంక్షోభంలో పడిందని, 30,000 ఉపాధ్యాయుల ప్రమోషన్‌లు అని చెప్పి కేవలం 3,000 కూడా ఇవ్వకుండా పేపర్ పదోన్నతులు ఇవ్వడం అక్షేపనీయమని అన్నారు. ప్రభుత్వం విద్యా రంగం పట్ల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఉపాధ్యాయులను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. సమాజానికి నష్టం కలిగించే విధంగా ప్రభుత్వం చేపట్టే చర్యలను ఐక్య ఉద్యమాల ద్వారా ఉద్యమ బాట పట్టాలని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప ఎన్నికల అధికారిగా వ్యవహారించారు. జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులు కె. బూతన్న, అధ్యక్షులు ఎస్. జయచంద్రా రెడ్డి, సహాధ్యక్షులు జి.హెచ్.బాబు, పి.ఎన్.సీతాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర, కోశాధికారి ఎం.సుధాకర్

జిల్లా కార్యదర్శులు సి.తాహెర్ వలి, ఇ నారాయణస్వామి, రమీజాబి, డి. శ్రీనివాసులు, సి.హరికృష్ణ,కె. చంద్ర శేఖర నాయుడు,

రాష్ట్ర కౌన్సిలర్స్ ఎం.వి. మారుతీ శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వినర్: పి.రామకృష్ణ, సభ్యులు ఎం.ఆంజనేయులు, ఎన్.జయంద్ర, ఆర్. రామకృష్ణ నాయక్, ఎం.ఆదినారాయణ, టి.మల్లిఖార్జున, జి.రవీంద్ర. జిల్లా కన్వీనర్లు సి.పి.ఎస్. కమిటీ జి.సి.నరేష్, మునిసిపల్ కమిటీ: రామాంజినేయులు, మహిళా కమిటీ పి.ఎన్. .సీతాలక్ష్మి, స్టడీ సర్కిల్ ఎం.వి. మారుతీ శ్రీనివాసులు, ఐక్య ఉపాధ్యాయ పత్రికా కమిటీ ఎం. సుధాకర్, అకాడమీక్ కమిటీ కె.శివ శంకర్, సంస్కృతిక కమిటీ మహంతెశ్వర. తదితరులను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

## వివిధ జిల్లాలలో సమస్యలపై నిరసనలు

**కడప**

### వేధింపులు తీవ్రమైతే తిరుగుబాటు తప్పదు

ఉపాధ్యాయులను నిరంతరం ఏదో ఒక రకంగా వేధించాలని చూస్తే సహించేది లేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు హెచ్చరించారు.

ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖాధికారులు ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడప పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా లక్ష్మీ రాజా, విజయ కుమార్, మహేష్ బాబు మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోగా, సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించామనే కారణంగా ఉపాధ్యాయులపై కక్షగట్టి వేధింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, ట్రెజరర్ ఎస్.దావుద్దీన్, జిల్లా కార్యదర్శులు వై.మస్తానయ్య,సి.వి.రమణ, ఎజాజ్ అహ్మద్, మురళీకృష్ణ ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.నరసింహారావు, నాయకులు గోపీనాథ్, చెన్నయ్య, సుజిత్, జి.వెంకటసుబ్బయ్య, శశి, శివ శంకర్, సూర్య కుమార్, శివ వరప్రసాద్, కరీముల్లా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

### ఉపాధ్యాయులపై ప్రభుత్వ విద్యారంగ ఉన్నతాధికారులు కక్ష్య సాధింపు చర్యలు ఆపాలి

కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయులపై ప్రభుత్వ కక్ష్య సాధింపు దోరణులకు నిరసనగా కలెక్టరేట్ ఎదుట"జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.జయరాజు అధ్యక్షతన నిరసనను తెలిపారు.రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ గత 3సంవత్సరాల నుండి ఉపాధ్యాయులను వివిధ కారణాలతో ఇబ్బంది పెట్టడం,తీవ్ర ఒత్తిడికి గురిచేయడం,షోకాజ్ నోటీసులు,సస్పెన్లు లాంటి చర్యలకు పాల్పడుతుందని, విద్యాశాఖ ఉన్నత స్థాయినుండి గ్రామ సచివాలయం వరకు ఉపాధ్యాయులపై దాడి చేస్తూనే వున్నారు. ఉపాధ్యాయులు దొంగలని, బోధన చేయరని, కూర్చొని జీతాలు తింటున్నారని, పేపర్లు దిద్దడం లేదని, వర్క్ బుక్స్ తనిఖీలు చేయడం లేదని,పర్యవేక్షణాధికారులు మాట్లాడుచూ శిక్షలు వేస్తున్నారని, దిగువ స్థాయి అధికారులు ఉపాధ్యాయులను మరింత కించపరుస్తున్నారని విమర్శించారు.

శ్రీసత్యసాయి

## పర్యవేక్షణ పేరుతో విద్యాలక్ష్యాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమము చేపట్టడమైనది. ఈ కార్యక్రమమునకు జిల్లా అధ్యక్షులు ఎస్. జయచంద్రా రెడ్డి అధ్యక్ష వహించారు. అధ్యక్షులు జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పాఠశాలకు,పిల్లలకు రావలసిన సామాగ్రి అనగా పుస్తకాలు పూర్తిస్థాయిలో ఎప్పుడు ఇచ్చారు? బ్యాగుల నాణ్యత పరిస్థితి ఆరు నెలలకే చిరిగిపోయి ఉన్నాయన్నారు. బూట్లు చాలీచాలనివి ఇవ్వడం లాంటి లోపాలు స్పష్టంగా కనిపిస్తూ ఉంటే, ఉపాధ్యాయుల పైన కక్ష సాధింపు చేయడం ప్రభుత్వానికి తగదని, ఉపాధ్యాయుల మానసిక స్థైర్యాన్ని యూ.టి.ఎఫ్ కల్పిస్తుందని తెలియజేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ పర్యవేక్షణ ద్వారా ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించే విధంగా ప్రోత్సహించాలి తప్ప, కించపరుస్తూ షోకాజ్ నోటీసులు, మెమోలు, సస్పెన్షన్లు చేయటం సరికాదు. బోధనకే వినియోగించాలని, బోధనేతర పనులపై ఒత్తిడి తెచ్చి ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే చర్యలు కొనసాగిస్తే యు.టి.ఎఫ్గా ఉపాధ్యాయుల పక్షాన నిలబడి ఉద్య మిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఈ ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రాజ్యాంగ పరిపాలన చేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల, కార్మికుల, కర్షకుల పట్ల నిరంకుశ వైఖరి అవలం భిస్తున్నదన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిణి యు.మీనాక్షి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధానోపధ్యాయులు గోపాల్ నాయక్ గారు, జిల్లా సహాధ్యక్షులు జిహెచ్ బాబు, కోశాధికారి ఎం సుధాకర్, నాయకులు చంద్రశేఖర్ నాయుడు, చెన్నకేశవులు, అంజినేయులు, రవికుమార్, శ్రీనివాసులు, రవిచంద్ర, రమేష్, శివశంకర్, నరేష్, చాంద్ భాషా, నగేష్, కిష్టప్ప, లక్ష్మీపతి, పెద్దన్న, లక్ష్మీనారాయణ, బాబు, ఆదిశేషు, విజయ్, వర్మ, బొగ్గ చంద్ర, వెంగమ నాయుడు, సుధాకర్, బాబా ఫక్రుద్దీన్ ,రవీంద్రారెడ్డి, కృష్ణమూర్తి ,బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు - సమావేశాలు

పార్వతీపురం

పార్వతీపురం మన్యం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం పాలకొండలో మార్చి 26న జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు టి రమేష్ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో అనేక విషయాలను చర్చించి నిర్ణయాలు చేయడం జరిగింది.

కడప

## డిఏలకు మోక్షం ఎప్పుడు?

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డిఏ లను ఎప్పుడు చెల్లిస్తారో తెలపాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నదని ఇప్పటికే నాలుగు డిఏలు పెండింగ్ ఉన్నప్పటికీ ఒక్కడిఏ కూడా చెల్లించకపోవడం దారుణమని పేర్కొన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చెరుకూరి శ్రీనివాసులు,సివి రమణ, ఏజాస్ అహమ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ నరసింహారావు నాయకులు కరీముల్లా కిరణ్ కుమార్ దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో వింత నిర్ణయాలు తగదు

ఉపాధ్యాయుల బోధనను మదింపు చేయడానికి విద్యారంగంలో అనుభవం కలిగిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కానీ మండల విద్యా శాఖ అధికారులు కానీ ఉప విద్యాశాఖ అధికారి గాని జిల్లా విద్యాశాఖ అధికారి గాని పర్యవేక్షించాలి తప్ప ఎటువంటి అనుభవం లేని సి.ఆర్.పి.ల చేత పర్యవేక్షించాలని అనుకోవడం కచ్చితంగా ఉపాధ్యాయుల ను కించపరిచి వేధింపులకు గురి చేయడంలో భాగమేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు అన్నారు.

కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ప్రాంతీయ మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అధికారులు విద్యాశాఖను తిరోగమనం వైపు నడిపించడానికి కంకణం కట్టుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే చర్యలకు ఉపక్రమించాలి తప్ప ఇలాంటి అసంబద్ధ నిర్ణయాల వల్ల విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతుందని వారు ఆరోపించారు. సిఆర్పిలను ఉపాధ్యా యులపై పర్యవేక్షకులుగా నియమించడాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ దావుద్దీన్ జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ నాయకులు శ్యాంసుందర్, శివశంకర్, సూర్య కుమార్, శ్రీకాంత్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు ట్యాబ్‌ల పంపిణీ గురించి**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education - Maintenance of Tabs issued to VIII Class students and teachers handling class VIII for the year 2022-23 - Orders - Issued.

**SCHOOL EDUCATION (PROG.11) DEPARTMENT**

**G.O.Ms.No.29** **Dated: 16.03.2023**

**Read the following: -**

1. G.O.Ms.No.134 S.E.(Prag.II) Dept., Dt. 03.08.2022.
2. G.O.Rt.No.220, S.E.(Prag.II) Dept., dt. 17.12.2022.
3. From the Commissioner, School Infrastructure, e-file No. ESE02/844/2022-IT-CSE-Part(l) (Computer No: 1923623), dtd.26.02.2023.

*****

**ORDER:**

The Government motto is to transform education in government schools to make students globally competitive. To address the learning gap, and to ensure appropriate class-specific learning outcomes by considering individual differences, blended learning using Digital content is being practiced.

2. Digital learning creates a truly integrated classroom where the needs of all types of learners can be met. Blended learning keeps students engaged, stimulated, and motivated and helps teachers to be more effective and make greater gains with their students.

3. The Government issued 5, 18,750 TABs for VIII Class students who will appear in their 10th Class Public Exams in the CBSE pattern during 2024-25 for a seamless transition into CBSE including the teachers handling Class VIII.

4. The Commissioner, School Infrastructure, in the reference 3rd read above, has stated that, as the TABs are issued to use by the students for the next three years, the maintenance is also most important for ensuring best performance of TAB and its durability. Dos and don't's have been communicated to students and teachers. The Commissioner, School Infrastructure, has therefore, requested to issue guidelines for maintenance, repairs and replacement of TABs, as the TABs are procured under three year warranty.

5. Government, alter careful examination, here by issue the following guidelines for maintenance, repairs and replacement of TAB's:-

   i. If the TAB is found non-functional, then the student or parent has to handover the TAB to concerned Welfare & Educational Assistant (WEA)/ Ward Education Secretary (WES) where his school is located or where he resides.

   ii. The Welfare & Educational Assistant (WEA)/ Ward Education Secretary (WES) initially verifies whether it is an operational issue or technical issue, if it is an operational issue then he/she rectifies and returns to the student/parent.

   iii. If it is the technical issue the WEA/WES shall enroll the TAB in the specified application designed by the Village and Ward Secretariat Department for tracking purposes.

   iv. The Welfare & Educational Assistant (WEA)/ Ward Education Secretary (WES) shall take such TABs to the Samsung Service Centres mapped to the Village/Ward Secretariat concerned.

   v. The Welfare & Educational Assistant (WEA)/ Ward Education Secretary (WES) shall collect all the repaired/ replaced TABs from the Samsung Service Centre and handover them to the concerned student/parent under proper acknowledgement.

6. Accordingly, Government, hereby direct the Director, Andhra Pradesh Gram Volunteers/ Ward Volunteers and Village Secretariats/ Ward Secretariats Department [GSWSD], to ensure that the appropriate application is placed for capturing of the data regarding the TABs received for replace and repair and returned duly ensuring that all MIS reports and tracking is incorporated in that application.

7. Government also accord permission to the Commissioner, School Infrastructure, to establish a Special Cell at State level to monitor the repair and replacement of TABs and to integrate the API of the application developed by GSWS Department to the Vidya Samiksha Kendra (School Education Command and Control Centre) to monitor closely and the repairs and replacements are done at an earliest.

8. The Commissioner of School Education, the Commissioner, School Infrastructure, and the Director, Andhra Pradesh Gram Volunteers/ Ward Volunteers and Village Secretariats/ Ward Secretariats Department, shall take further necessary action accordingly, in the matter.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

PRAVEEN PRAKASH

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

**హైస్కూళ్ళకు నైట్ వాచమన్ నియామకం గురించి**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education - Appointment of Night Watchmen in all the 5,388 Nadu- Nedu High Schools (non-residential), by Parent Committees with an honorarium of Rs.6,000/ - per month from Toilet Maintenance Fund (TM F) - Orders - Issued.

**SCHOOL EDUCATION (Ser.I) DEPARTMENT**

**G.O.Ms.No:30** **Dated: 19/03/2023**

**Read the following : -**

1. From Smt. Heny Christina Kathera, Chairperson, ZP, Guntur,representation, dt. 20.04.2022, received through CMP No. 3090/ Addi. Secy (MR)/2022, dt: 29.04.2022.
2. Notes of the Commissioner of School Education in e-file bearing Comp.No. 1712123, dt: 05.05.2022.
3. From Smt. Heny Christina Kathera, Chairperson, ZP, Guntur, representation, dt. 31.10.2022, received through CMP No.5429/ Addi. Secy (MR)/2022, dt: 04.11.2022
4. Notes of the Commissioner of School Infrastructure in efile bearing Comp.No. 1890734, dt: 04.11.2022.
5. From the Director, Mid Day Meals & SS, File No: CAB0lNFIN/176/ 2022-ADDL SECY TO CM, Computer No:1712123.

*****

**ORDER:**

The Government have taken up Mana Badi Nadu-Nedu (MBNN) programme in a mission mode in a phased manner in all schools in three year duration from 2020-21 for improvement of infrastructure components viz.,(i) Toilets with running water; (ii) Drinking water supply; (iii) Major and Minor repairs; (iv) Electrification with fans and tube lights; (v) Furniture for students and staff; (vi) Green Chalk board; (vii) Painting (viii) Establishment of English Lab; ( ix) Compound wall; (x) Kitchen sheds; and (xi) Additional Class Rooms. Under Phase-I , 15,715 schools are taken up with an outlay of Rs. 3,669 Crores. Under Phase-II, 22,228 schools are taken up with an outlay of Rs. 9,860 Crores. The remaining schools will be taken up in Phase-III. Under the scheme of Toilet Maintenance Fund, the cleaning chemicals and cleaning tools are being provided to all schools, apart from appointment of sanitary workers i.e., Ayas.

2. Apart from the above infrastructure facilities in schools, under Nadu Nedu Phase-II, Interactive Flat Panels (IFPs) and Smart TVs are being provided not only to Nadu Nedu Phase-II Schools but also to the Phase-I Schools where the work has been completed. With synchronization with IFPs for learning at home, TABs are also being provided to class VIII students. Out of the total schools, there are 5,388 High Schools (nonresidential).

3. The Director, Mid Day Meals & SS, in the reference 5th read above, has stated that there are reports from some of the districts, that thefts are taking place in certain schools, where valuable it~ms from the schools provided under Nadu Nedu are stolen and damage to the furniture and movable assets provided in Nadu Nedu. In some places, drunken persons and anti social elements are also entering into the school premises at out of school hours, causing nuisance which is not conducive to the school atmosphere. The thefts may cause financial loss to the State Exchequer. The Government having spent/invested lots of money in developing the infrastructure of the Schools, and hence, there is a dire need to keep the costly material/furniture safe and protected. Therefore, to take care/ protect all these items, and to prevent anti social elements entering into school premises, appointment of the night watchmen is very much essential.

4. The Director, MOM & SS, has therefore, submitted proposal to appoint Night Watchman @1 per High School in all the 5,388 Nadu-Nedu High Schools (non-residential) through Parent Committees, with an honorarium of Rs.6,000/- per month, subject to payment from Toilet Maintenance Fund (TMF).

5. Government, after careful examination of the matter, hereby issue orders for appointment of Night Watchman @1 per school in all the 5,388 Nadu- Nedu High Schools (non-residential) through Parent Committees, with an honorarium of Rs.6,000/- per month, subject to payment from Toilet Maintenance Fund (TMF), duly giving the priority to the following persons in appointment of Watchmen:

a) First preference will be given to the husband of Ayah already appointed.

b) Second preference will be given to the ExService men in the Village/Ward

c) If (a) and (b) are not available, then the Parents Committee may appoint any other eligible person.

6. The Commissioner of School Education and the Director, Mid Day Meals & SS, shall take further necessary action accordingly, in the matteer.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**PRA VEEN PRAKASH**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

# జిల్లా కౌన్సిల్ సమావేశాలు




శ్రీకాకుళం




కర్నూలు




ప్రకాశం




చిత్తూరు




నంద్యాల




విశాఖ




పాడేరు




అనకాపల్లి




విజయనగరం




నెల్లూరు





శ్రీసత్యసాయి

జిల్లా కేంద్రాలలో నిరసనలు




శ్రీకాకుళంలో డిఇఓ కార్యాలయం వద్ద నిరసన




గుంటూరు




కడప




శ్రీసత్యసాయి

RNI : APMUL00457 VOL - 4 ISSUE - 04 KRISHNA/VIJAYAWADA PAGES - 28 Date of Pub: 07/04/2023 Date of Posting : 11,12/04/2023 Licence No.D/VJ/159/2021-23

# ఏవిఎస్ వర్ధంతి సభలు



ప్రకాశం



కర్నూలు



శ్రీకాకుళం




పశ్చిమగోదావరి



కడప




ఏలూరు



కాకినాడ



తూర్పుగోదావరి




నంద్యాల



పార్వతీపురం




నెల్లూరు




తిరుపతి



అనంతపురం



కృష్ణా



బాపట్ల



కోనసీమ




గుంటూరు

TO

____________________________

____________________________

____________________________